అమృతాంజనవారి
శ్రీమరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

300461

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 204 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 29-10-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

1956 డిశంబర్లో చేసిన సూచనలు 9 నెలలకు జారీ అయినాయి!

అవినీతి ఆరోపణపై సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

నల్లమందు మీద లంచం తిన్నాడని ఆరోపణ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 28: పేటపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. వి. వెంకటస్వామిని గుంటూరుజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. రాజేశ్వర్ నిన్న అరెస్టు చేయించారు. రాఘవరెడ్డి అనే నల్లమందు వ్యాపారస్థునివద్ద రు 100 తీసుకున్నాడని శ్రీ వెంకటస్వామిపై నేరారోపణ.

రాఘవరెడ్డి చేసిన ఫిర్యాదు [illegible] వ్యవహారాన్ని దర్యాప్తు [illegible] అసిస్టెంట్ జిల్లా [illegible] సూపరింటెండెంటు శ్రీ కె. వి. [illegible] జిల్లా పోలీసు సూపరింటెండెంటు, ప్రత్యేక [illegible] ధర్మాలు) [illegible] కూడా [illegible]

[illegible] మాదిరి-పా [illegible] ఉపయోగ [illegible] ఆధ్యక్షుడు నాసర్. ఈ వారంలో పంతికం చేసారని ఇక్కడి [illegible] ప్రచురించింది. 1952 లో జోర్డాన్‌లోని రాజకీయ పక్షాలన్నిటినీ రద్దుచేశాడు. శ్రీ నాసర్ విప్లవలక్ష్యాలను సాధించేందుకు ఈయన "నేషనల్ యూనియన్" అనే కొత్త పార్టీని నెలకొల్పుతున్నారు.

సమావేశానికి మద్దతు ఇచ్చాయి. ఐతే ఈ రాజ్యాలు ఆసియా, ఆఫ్రికా వర్గం నుండి విడిపోవాలనికాక, ఆఫ్రికా రాజ్యాలను పరస్పరం అర్థం చేసికొనేందుకేనని శ్రీ మజ్రూయీ స్పష్టం చేశారు.

నాసర్ అధ్యర్యంలో రాజకీయపక్షస్థాపన

కైరో, అక్టోబరు 27. ఈజిప్టులో రాజకీయపక్షాన్ని నెలకొల్పేటట్టు ప్రత్యేక [illegible] ఆధ్యక్షుడు నాసర్. ఈ వారంలో పంతికం చేసారని ఇక్కడి [illegible] ప్రచురించింది. 1952 లో జోర్డాన్‌లోని రాజకీయ పక్షాలన్నిటినీ రద్దుచేశాడు. శ్రీ నాసర్ విప్లవలక్ష్యాలను సాధించేందుకు ఈయన "నేషనల్ యూనియన్" అనే కొత్త పార్టీని నెలకొల్పుతున్నారు.

ఈలోగా వివిధశాఖల అధిపతులు ఆమోద ముద్రలు వేస్తూ ఉన్నారు

ఏలూరు పురపాలనకు ప్రభుత్వపు మాట సాయం

[స్వకీయ విలేఖరి]

ఏలూరు, అక్టోబరు 27: ఏలూరు పురపాలకసంఘం 1955-56 పరిపాలనా నివేదికను విమర్శిస్తూ, పట్టణం అభివృద్ధికి జరగవలసిన కొన్ని పనులను సూచిస్తూ 1956 డిసెంబరులో ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు తొమ్మిదినెలల తరువాత అంటే పోయిల సెప్టెంబరులో పురపాలకసంఘానికి అందింది.

పరిపాలనా నివేదికపై సమీక్ష తయారైన తరువాత వివిధశాఖల అధికారుల ముద్రలనేవి పడి, ఉత్తరువు జారీ అయ్యేటప్పటికి ఇంతయింది!

1956-57 లో పురపాలక సంఘం అమలుజరపవలసిన చాలా సూచనలు ఆ ఉత్తరువులో ఉన్నవి. కానీ, 1956-57 వ అధికారసంవత్సరం పూర్తి అయినతరువాత ఆరునెలలకు ఆ ఉత్తరువు పురపాలకసంఘానికి చేరింది.

రెండో ప్రణాళికకు ప్రజల విరాళాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27: రెండవ ప్రణాళిక కోసం, ప్రజల వద్దనుంచి, చిన్న, పెద్ద విరాళాలు, ఆర్థిక మంత్రికి తరుచుగా వస్తున్నాయి.

[illegible] గ్వాలియర్ పౌరుడు, యిటీవలరు 24 నందలు తన తల్లి తిరపున పంపించాడు. ఇలాంటి ఉదాత్త భావాలకు వ్యాఘాతం కలిగించే కష్టులు కొన్ని ఉన్నప్పటికీ ఫిక్కా మంగా ప్రభుత్వాన్ని ఆదుకోవటం అనేది విశేషమని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

తెలంగాణాలో ఈనాం, మక్తాల రద్దు

శాసన సభలో రెవిన్యూ మంత్రి ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 28: తెలంగాణాలో ఈనాములను, మక్తాలను రద్దు చేసేందుకు త్వరలోనే సమగ్రమైనశాసనంచేయబోతున్నట్లుఎస్టేట్ భూములచట్టం పరవణబిల్లు పై చర్చకు సమాధానం ఇస్తూ శ్రీ కె. న్యాయమూర్తి శ్రీ కె. వెంకటరావుచెప్పారు.

"న్యాయస్థానం తీర్పులకు వ్యతిరేకంగా పభ్యులు పిర్యాదులు చేయకూడదు. మన రాజ్యాంగం ప్రకారం శాసన సభలకు శాసనాలు చేసే అధికారం, న్యాయస్థానాలకు ప్రజాక్షేమం దృష్టిలో వుంచుకొని వానిని నిర్వచనం నిర్ణయం చేసే అధికారం వుంది. బీదవారికి సహాయంగా వుండే కొన్ని ప్రతిపాదనలను చేరుస్తున్నాం. రాష్ట్రంలో సుమారు 65 లక్షల ఈనాం భూములున్నారని కొంతమంది సభ్యులన్నారు. ఇది అతిశయోక్తి. డమీందారీలను, ఈనాం ఎస్టేట్లను రద్దు చేశాం. ఇంకా మిగిలిన ఎస్టేట్లను ప్రస్తుతచట్టం రద్దుచేసి రైతువారీ ధూములుగా మారుస్తుంది.

ఎస్టేట్లన్నింటినీ అనుబంధాలుగా ప్రకటించాలని కొంతమంది సూచించారు. కాని ప్రభుత్వానికి అల్లాంటి అధికారంలేదు. పైగా అందువలన ప్రయోజనమూ లేదు. అని శ్రీ వెంకట్రావు చెప్పారు.

ఈ బిల్లుమీద రేపు మరల శాసన సభలో చర్చ జరుగుతుంది.

అంతకుముందు చర్చను ప్రారంభిస్తూ శ్రీ వెంకట్రావు ఇలా అన్నారు: "గత జూలై 31 తేదీని పరిశీలన సంఘం ఏకగ్రీవమైన నివేదికను అందజేసింది. 1908 మదరాసు ఎస్టేట్సులాండ్ యాక్టు విభాగం 8 (2) (డి)లోని ఎస్టేటు నిర్వచనాన్ని 1956 ఆంధ్రా సవరణ చట్టం 2వ విభాగంద్వారా సవరించాం. దాని ఫలితంగా ఈనాం గ్రామంలోని ఖండ్రికలు, శివార్లు కూడా ఎస్టేటు క్రిందికి వచ్చాయి.

ప్రస్తుతం ఖండ్రికలు, శివార్లు ఈనాం గ్రామాల్లో భాగంగా వుంటేతప్ప ఎస్టేటు క్రిందికి రావని ఒక అర్థం తీశారు. ఇప్పుడు రైత్వారీ, జమీందారీ గ్రామాలో భాగాలుగావుంటే ఈనాం ఖండ్రికలు, ఈనాం శివార్లు ఈ గ్రామాలు ఇదివరలో ఎప్పుడైనా రెవిన్యూ లెక్కలతో ఈనాం గ్రామాలుగానాని, ఈనాం గ్రామాల్లో భాగాలుగానాని ఉదహరించివుంటే వానిని ఎస్టేట్లుగానే పరిగణించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ విషయాన్ని స్పష్టం చేసేందుకు స్వల్ప సవరణ అవసరమని ప్రభుత్వం భావించింది. ఇందుకోసం ఈ బిల్లును ప్రవేశపెట్టాం.

ఈ బిల్లు శాసనం కావడంతో 1948 1956 సంవత్సరాలలో చేసిన శాసనాల క్రిందకు రాని ఎస్టేట్లు అన్నీ రద్దు అవుతాయి. ఈ బిల్లుప్రకారం ఈనాందారుకు పరిహారం క్రింద రు 140 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ మొత్తం భూమి శిస్తుల ద్వారా ప్రభుత్వానికి వస్తుంది.

హైదరాబాదు శాసనసభ తెలంగాణాలోని ఈనాంలను రద్దుచేస్తూ 1955 లో ఒక శాసనంచేసింది. కాని మరుసటి సంవత్సరమే దానిని ఆర్డినెన్సు ద్వారా రద్దుచేశారు.

ఆసియాలో జపాన్ వ్యాపారం

చైనా పోటీవల్ల క్షీణిస్తున్న సూచన

టోక్యో, అక్టోబరు 27: ఆసియాలో తమ వ్యాపారం చైనా పోటీవల్ల తగ్గుతోందని జపాన్ విదేశాంగశాఖ నివేదికలో పేర్కొన్నారు. ఇందువల్ల జపాన్ ఆందోళన చెందుతోంది. ఈ విషయాన్ని జపాన్ వార్తాసంస్థకోయోడో ప్రకటించింది. ఆగ్నేయాసియాలో చైనా వర్తకులు తమ వాణిజ్యాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఈ ప్రకటనలో తెలిపారు.

హాంకాంగ్ ద్వారా చైనానుండి ఎగుమతులు చేస్తున్నారు. విదేశమారక ద్రవ్యార్జనకు చైనాకు హాంకాంగ్ ఒక బ్యాంకుగా ఉంది. హాంకాంగ్ నుండి చైనాకు ప్రతినెలా ఇరవై కోట్ల డాలర్లు (71,428,000 పౌనులు) చేరుతున్నాయని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

జపాన్ బొగ్గు, చేపల వ్యాపారం చైనావల్ల దెప్పతింటున్నాయి. ప్రతిరోజూ చైనావస్త్రాలకు గిరాకీ అధికంగా ఉంది. [illegible] వస్త్రాలు అధికంగా ఎగుమతి అవుతున్నాయి. 1955 కన్నా బర్మాలో చైనావస్త్రాలకు గిరాకీ ఏడురెట్లు పెరిగింది. కంబోడియా, భారత, సింహళ దేశాలకుకూడా చైనా ఎగుమతులు చేస్తోంది. ఐతే తూర్పుఆసియా తమ వాణిజ్యానికి అనుకూలంగా ఉన్నదని జపాన్ ప్రత్యేక దూతశ్రీ ఇషిరో అన్నారు. ఈప్రాంతంలో జపాన్ సాంకేతిక సహాయానికి అధిక అవకాశాలున్నాయన్నారు. సౌదీ అరేబియాలోని సమాజ సంపద పట్ల అమెరికా, యూరప్ రాజ్యాలు ఆసక్తిగా ఉన్నా, జపాన్ కూడా జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉందన్నారు.

మధ్యతరగతికీ పేదప్రజకు చౌకగా బియ్యం లభింపజేయాలి

ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థన

హైదరాబాదు, అక్టోబరు 27: మధ్యతరగతికీ పేద ప్రజలకు చిన్నవృత్తులు చేసుకునేవారికీ సరసమైన ధరలకు బియ్యం సప్లయిచేయాలని, అవసరమైతే బియ్యం ధరలు తగ్గించి ఇవ్వడానికి అయ్యే ఖర్చును, కేంద్రప్రభుత్వ సహాయంతో భరించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు, రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఇవాళ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో, శ్రీ ప్రగడ కోటయ్య ఈతీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ఆంధ్రప్రదేశ్ యావత్తు మిగులు రాష్ట్రమన్నది యదార్థం కాదు. మొత్తం 193 తాలూకాలలో నూటాముగ్గురిభూమి ఉన్న 17 తాలూకాలు మాత్రమే మిగులు పంట పండిస్తున్నాయి. మిగతా తాలూకాలన్నీ బియ్యం కరవుతో బాధపడుతున్నవే ఉన్నాయి. రాష్ట్రంలో బియ్యం ధర పెరగడానికి ఇదే కారణం. ఆంధ్రప్రదేశ్ మిగులురాష్ట్రం కాకపోయినా మిగులురాష్ట్రం అనే సాకుతో బియ్యం ధరలు తగ్గించడానికి కేంద్రప్రభుత్వం యేచర్యా తీసుకోవడం లేదు" అని శ్రీ ప్రగడ కోటయ్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చెప్పారు.

మీర్జా వద్దు

లాహోర్, అక్టోబరు 28: ప్రధాని పదవికి రాజీనామా ఇవ్వవలసిందని శ్రీ సురావర్దీని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ మీర్జా బలవంతం చేశారనీ, ఇది రాజ్యాంగబద్ధం కాదనీ, అందువల్ల అధ్యక్షుడిపదవినుండి మీర్జాను తొలగించాలనీ శ్రీ సురావర్దీ అధ్యక్షతన ఇక్కడ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

స్పుత్నిక్‌తో తిరుగుతున్న రాకెట్

పరిస్థితిని రష్యాకు చెప్పినట్లు బ్రిటన్ వెల్లడి

లండన్, అక్టోబరు 27: స్పుత్నిక్‌తోపాటు అంతరిక్షంలో తిరుగుతున్న రాకెట్ యథార్థ స్థానాన్ని తెలియజేయవలసిందని సోవియట్ శాస్త్రజ్ఞ మండలినుండి నిన్నరాత్రి శుభలేఖ వచ్చిందనీ, ఈ రాకెట్ స్థానాన్ని తాము గుర్తించి రష్యాకుతగుణమే తెలియజేస్తామనీ ఛైన్లోని రేడియో టెలిబ్యాక్ కేంద్రంలో పనిచేస్తున్న ఎ.సి.బి. లాంగ్ తెలిపారు. స్పుత్నిక్ కన్నా రాకెట్ కొన్ని నిమిషాలు ముందుగా తిరుగుతోందనీ, 16 నిమిషాలలో ఇది సూర్యుని కూడా దాటుతోందనీ ఈయన అన్నారు.

నాగార్జున సాగర్‌కు ఇంజనీర్ల కొరత

హైదరాబాదు, అక్టోబరు 28: నాగార్జున సాగర్ ప్రాజెక్టులో పని చేసేందుకు ఇంజనీర్లు - ముఖ్యంగా అసిస్టెంటు, జూనియర్ ఇంజనీర్లు - కొరతగా ఉన్నమాట నిజమేనని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇవాళ శాసనసభలో ఒప్పుకొన్నారు.

ఇంజనీరింగ్ చదువు పూర్తిచేసుకొన్న పట్టభద్రులై వచ్చేవారిని జూనియర్ ఇంజనీర్లుగానూ, ఎల్. సి. ఇలో ఉత్తీర్ణులై వచ్చేవారిని సూపర్వైజర్లుగానూ, ఓవర్సీర్లుగా నియమిస్తున్నారు.

ఇంజనీర్ల కొరత నివారించడం కోసమని రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలోనూ, పాలిటెక్నిక్ పాఠశాలల్లోనూ స్థానాలుఎక్కువచేయడమైంది. 2½ సంవత్సరాల డిప్లొమా కోర్సు కూడా ప్రభుత్వం ప్రారంభించింది. పాలిటెక్నిక్ పాఠశాలల్లో ఉత్తీర్ణులై వచ్చే మొదటి జట్టును 1959-60 లో ఉద్యోగాలలో నియమించవచ్చు" అని శ్రీ నరసింగరావు చెప్పారు.

ఇంజనీరింగ్ చదువు గడువును రాలు గేళ్ళనుంచి మూడేళ్ళకు తగ్గించాలి అన్న సూచనను మంత్రి నిరాకరించారు.

ప్రపంచమత సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 27: నవంబరు 17, 18 తేదీలలో ఇక్కడ జరిగే ప్రపంచమత సమావేశానికి భారతాధ్యక్షులు డాక్టరు రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఉపాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణన్ అధ్యక్షత వహిస్తారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నవంబరు 17 వ తేదీని ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

ధరలుతగ్గిస్తూ, బస్సులు లాగేస్తూ 'పొదుపు' ధనం అడుగుతారా!

కృష్ణాజిల్లా అభివృద్ధి సంఘ సమావేశంలో కొందరి విమర్శ

(స్వకీయ విలేఖరి)

మచిలీపట్నం, అక్టోబరు 27: బస్సులు జాతీయంచేసి, ధాన్యం ధరలు పడగొట్టి, కృష్ణాజిల్లావారిని నానా ఆగచాట్లకు గురిచేస్తూ, మళ్ళీ పొదుపు ఉద్యమాలు, ప్రభుత్వఋణాలు, జయప్రదంచేయడంటూకృష్ణాజిల్లావారివద్దకే రావలసి వచ్చిందా? అని ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రణాళికా, అభివృద్ధి, సంఘాల సంయుక్త సమావేశంలో పలువురు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బస్సులు జాతీయం చేయకపోతే పొదుపు ఉద్యమానికి పెట్టుబడి బాగానే లభించివుండేదని ఒకరన్నారు.

వివిధప్రభుత్వశాఖల వల్లా అధికారులు నివేదికలు సమర్పించారు. జపాను పరిపాలనవిధానంపై చర్చలు జరిగినవి. తిరువూరు డివిజన్‌లోని చిత్రేలు కేంద్రంలో జపాను పరిపాలనవిధానం సరిగా అమలుచేయడం లేదని విమర్శలు చేశారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి సమాధానం చెపుతూ చిత్రేలు కేంద్రం నిర్వహణకు సిబ్బందిని, ఖర్చును, మంజూరుచేయడంలో ఆలస్యం జరిగిందనీ, అందుకని వుండవలసినతీరులో అది వుండలేదని విచారం వెలిబుచ్చారు.

పశువులకు 'పాండు' వ్యాధిసోకకుండా తగు చర్యలు తీసుకునే నిమిత్తం రు 10 వేలు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. పొదుపు ఉద్యమంపై వాదోపవాదాలుజరిగాయి. సభ్యులు బాగా తోడ్పడాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి ఉద్యమాలకు, సహాయాలకు, కృష్ణాజిల్లా యే కావలసివున్నా, ఈజిల్లా వాసులకే ప్రభుత్వం ఎక్కువ కష్టనష్టములు తెచ్చి పెడుతోందని సభ్యులు వాదించారు. బస్సులు జాతీయం చేయకపోతే యజమానులు పెద్ద మొత్తాలే పెట్టుబడి పెట్టేవారని ఒకరు అన్నారు. ఒక సభ్యుడు రైతులసొమ్ముకు 12 లక్షల వరకు ఉయ్యూరు పంచదారఫ్యాక్టరీలో నే నిల్వ వుండిపోవడంతో రైతులు వ్యవసాయ ఖర్చులే భరించలేకపోతున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వ ఆహార విధానం రైతులను మిల్లు యజమానులను దెబ్బతీస్తున్నదని విమర్శించారు.

తర్వాత పశువ్యాధుల నివారణ సంఘ సమావేశం శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతను జరిగింది. పొదుపు వ్యాధి నివారణోద్యమం గన్నవరం తాలూకాలో ప్రారంభించాలని నిశ్చయించారు.

ఏలూరు పుర అభివృద్ధి

పురపాలకుల అప్పీలు చింతన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, అక్టోబరు 25: "ఈ దావా కారణంగా ఇప్పటికే పురపాలక సంఘానికి చాలా డబ్బు ఖర్చయింది. మళ్లీ హైకోర్టుకు అప్పీలుకు వెళితే రు 1 వెయ్యికి తక్కువ కాదు. సాటిసభ్యుని సభ్యత్వం పోగొట్టేందుకని ప్రజల డబ్బులోంచి ఇట్లా ఖర్చుచేయడం న్యాయంకాదు" అని నేటి పురపాలకసంఘ సమావేశంలో శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఈదర వెంకటరామయ్య పురపాలక సంఘం సభ్యత్వాన్ని పునరుద్ధరించేందుకు నిరాకరిస్తూ పురపాలక సంఘం లోగడ తీర్మానించగా ఆ తీర్మానం చెల్లదనీ, ఆయన సభ్యత్వానికి చేరుపు కలుగలేదనీ ఏలూరు జిల్లాకోర్టు తీర్పు చెప్పింది. ఆ తీర్పుపై అప్పీలు చేసే సంగతి నేటి పురపాలక సంఘ సమావేశంలో పరిశీలనకు రాగా తీవ్ర భిన్నవలు జరిగినవి. చివరికి ఈ తీర్పుపై అప్పీలుచేయడానికీ, అందుకు అయ్యే ఖర్చులను భరించడానికి పురపాలక సంఘం నిర్ణయించింది.

ఈవ్యవహారం మొదటినుంచిపజావుగా జరగలేదని ఈ తీర్మానం చర్చకు వచ్చినప్పుడు శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య ఇట్లా విజ్ఞప్తిచేశారు: "తన సభ్యత్వాన్ని పునరుద్ధరించ వలసిందిగా శ్రీ ఈదర వెంకటరామయ్య మొదట్లో కోరగానే పురపాలక సంఘం అందుకు అంగీకరించి ఉండవలసింది. ఏవైనా కొన్ని కారణాలవల్ల కొన్ని సమావేశాలకు సభ్యుడైనా హాజరు కాలేకపోతే, అతని సభ్యత్వాన్ని పునరుద్ధరించడం అనేది ఈ పురపాలక సంఘంలో [illegible] జిల్లా బోర్డులలో కూడా [illegible] దుకు

(4 వ పుట

పోట్లు చేసి 15 ఏళ్లు [illegible] ఆస్పత్రి లేదు

[illegible]పల్లి, అక్టోబరు 22: శ్రీమతి కస్తూరిబా స్వర్గస్థురాలై 15 సంవత్సరాలయినా ఆమెపేరిట వసూలుచేసిన [illegible] ఆస్పత్రిని ఇంతవరకు చల్లపల్లి కేంద్ర సంఘం నెలకొల్పలేకపోయినందుకు విచారం వెలిబుచ్చుతూ [illegible]కరమైన పనులకు ఇకముందు ప్రజలనుండి విరాళాలు వసూలుచేయాలో అర్థంకావడంలేదని తీర్మా[illegible]

[illegible]పై కేంద్ర కస్తూరి [illegible] పరాపరి ఉత్తర [illegible]పడానికి చల్లపల్లి [illegible]తునికి అధికార [illegible] శ్రీ కొర్రపాటి [illegible] జరిగిన [illegible] ఫిర్కాల [illegible]లో ఈ [illegible] సంఘాలు [illegible]గం చేసూ [illegible], అమ్ము [illegible], వెం [illegible]లో నీరా [illegible] సంఘాల అనుమతులు రద్దుచేసి వేయవలసిందిగా జిల్లా కలెక్టరుకు సిఫార్సు చేశారు. చల్లపల్లిలో ఒక కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇందుకు కృషి చేయవలసిందిగా చల్లపల్లి ఫిర్కా కాంగ్రెసు అధ్యక్షుని కోరారు.

విజయవాడ ఆవకట్ట తలుపులు పూర్తిగా ఎత్తి రైతులు అవసరాలకు నీరు వదిలాలని ఎగిక్యూటివ్ ఇంజనీరును కోరారు. వచ్చే నెలలో కృష్ణాజిల్లా రైతు కూలీ మహాసభ చల్లపల్లిలో జరుపనిశ్చయించారు.

ఆంధ్రప్రభుత్వము

నోటీసు

(1) కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం, (2) గవర్నమెంటు విక్టోరియా హాస్పిటల్, వుమన్ & చిల్డ్రన్ విశాఖపట్నం, (3) గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, గుంటూరు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, కర్నూలు, గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్, కడప, మచిలీపట్నం, నెల్లూరు, కాకినాడ, యీపై హాస్పిటల్సులో జనరల్ నర్సింగ్ ట్రెయినింగు కోర్సులో ప్రవేశించుటకు 15-11-57 తేదీలోగా తెలుగు ప్రథమ భాషగా చదివియున్న స్త్రీ అభ్యర్థులనుండి, నిర్ణీతఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

ట్రెయినింగు కోర్సులో చేర్చుకొనబడు అభ్యర్థినుల సంఖ్య సుమారు 37. పురుష అభ్యర్థులను తీసికొనరు గావ వారు దరఖాస్తుచేయనవసరం లేదు.

యోగ్యతలు:—

(i) విద్య:—సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు కోర్సు పూర్తిచేయవలెను. లేదా అందుకుసమానమైన విద్యాయోగ్యతలుండవలెను.

(ii) వయసు:—స్త్రీలు 1-1-58 తేదీనాటికి 17 సం॥ లకు తక్కువగాకుండ 30 సం॥ లకు మించక వుండవలెను.

షరా:—పై నిబంధనలను తృప్తిపర్చు అభ్యర్థులే దరఖాస్తుచేయవలెను.

2. ఇందుకు నిర్ణయించిన దరఖాస్తు ఫారములు, ఇతర విపులమైన వివరములు, సర్సు విద్యార్థినులను ఎన్నుకొనే రీజినల్ కమిటీ ప్రెసిడెంటు కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం; గుంటూరు, కర్నూలు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్లు: వీర్ల నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారమునకై వ్రాయునప్పుడు, ఉత్తీర్ణులో వయస్సు, విద్యాయోగ్యతలు, పూర్తిపోస్టల్ చిరునామా వివరములు, తెలుపవలెను. మూడు అణాల పోస్టు స్టాంపులతోకించిన స్వంత అడ్రసుగల 9" × 4"ల కవరు కూడా జతపర్చి పంపవలెను.

పై షరతులలో యే ఒక్క నిబంధన పాటించకున్నను అట్టి వారి దరఖాస్తులు గమనింపబడవు.

యే ఆఫీసర్ల స్వంత అడ్రసుకుకూడా దరఖాస్తులు పంపగూడదు.

ఎం. కృష్ణమూర్తి ఎం. ఎస్. (ఎఫ్. ఐ. సి. యస్)
ప్రెసిడెంటు,
రీజినల్ కమిటీ ఫార్ సెలెక్షన్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు,
కింగ్ జార్జి హాస్పిటల్, విశాఖపట్నం-3.

ఆంధ్రలో 19 యాత్రా స్థలాలు

సదుపాయాలు ఎక్కువ చేయాలని నిర్ణయం

హైదరాబాదు, అక్టోబరు 28: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో, ఆంధ్రప్రదేశ్‌లో 19 క్షేత్రాలను యాత్రాస్థలాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, యాత్రికులకు కావలసిన వసతి, తదితర సదుపాయాలు సమకూర్చడ మవుతుందని, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

ప్రభుత్వం యాత్రాస్థలాలుగా అభివృద్ధిచేయడానికి ఎంచిన 19 ప్రదేశాలు ఇవి:

అమరావతి, బొగ్గార్జునకొండ, ఎత్తిపోతల జలపాతం, సింహాచలం, మహానంది, శ్రీశైలం, లేపాక్షి, పెనుకొండ, అహోబిలం, నిర్మూరు, నిజాంసాగర్, అలంపూరు, ఉప్పునూతిసాగర్, నీలాయపల్లి సాగర్, పరకాల్, ముల్లకల్లు, వల్లూండ, [illegible]

సామర్లకోట స్టేషనులో ఓవర్‌బ్రిడ్జి

బహిరంగసభలో విజ్ఞప్తులు

సామర్లకోట, అక్టోబరు 22: సామర్లకోట రైలుస్టేషనులో ఓవర్ బ్రిడ్జినిర్మాణం సందర్భంలో అవసరమైతే ప్రజలవద్ద విరాళాలను సేకరించే సంగతిని ఆలోచించేందుకు బాపూజీ పురపాలకసంఘ గ్రంథాలయంలో ఒక సభను సామర్లకోట పురపాలకసంఘం ప్రత్యేకాధికారి ఏర్పాటు చేశారు.

సామర్లకోట రైలుస్టేషను లెవెల్ క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రు 4 లక్షల 30 వేలు రైల్వేశాఖ మంజూరుచేసింది. ఆ వంతెనకు అటూ ఇటూ వేయవలసిన రోడ్ల నిర్మాణానికి సామర్లకోట పురపాలకసంఘం రు 1 లక్ష 18 వేలు ఇస్తే వంతెననిర్మాణం పని వెంటనే ప్రారంభమవుతుందని పురపాలకసంఘానికి రహదార్ల శాఖ ఇటీవల వ్రాసింది. ఆ వ్యవహారాన్ని పరిశీలించి, అవసరమైతే ప్రజలవద్ద విరాళాలను సేకరించే సంగతిని ఆలోచించేందుకు ఈ సభను పురపాలకసంఘ ప్రత్యేకాధికారి ఏర్పాటు చేశారు. జాతీయవికాస కార్యక్రమ శిక్షణా కేంద్ర ప్రధానాధ్యాపకుడు శ్రీ పి. వి. రత్నం అధ్యక్షత వహించారు.

సభలో తూర్పుగోదావరిజిల్లా ప్రయాణీకులసంఘం అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఇట్లా చెప్పారు: "మంచినీటిసప్లయి, మురికినీటి కాలవల నిర్మాణంవంటి వాటికి చాలాడబ్బు వెచ్చించవలసిన స్థితిలో ఇంతఖర్చును సామర్లకోట పురపాలకసంఘాన్ని భరించమనడం సమంజసం కాదు. ఈ వంతెన జిలాఅంతటికీ ఉపయోగపడుతుంది. కనుక ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తే బాగుంటుంది. కాకినాడ, పెద్దాపురం పురపాలకసంఘాలకు మంచినీళ్ళు సప్లయి చేసేందుకని సామర్లకోట పురపాలకసంఘ ప్రాంతంలోనే రు 45 లక్షలు ఖర్చుపెట్టి రిజర్వాయరు నిర్మించారు. కానీ, మంచినీటి సప్లయి సౌకర్యం సామర్లకోటకు మాత్రం ఇవ్వలేదు. సామర్లకోటకు రెండుమైళ్ళ దూరంలోఉన్న పెద్దాపురం పట్టణ మంచినీటి సప్లయి పథకానికి పురపాలక సంఘానికి ప్రభుత్వం రు 8 లక్షలు అప్పుగానూ, రు 8 లక్షలు సహాయంగానూ ఇచ్చింది. మరి సామర్లకోట పట్టణానికికూడా ఆ సౌకర్యం ఇవ్వటం న్యాయం. ఓవర్ బ్రిడ్జినుంచి వేయదలచిన రోడ్లఖర్చంతా ప్రభుత్వమే భరించడం న్యాయం. ఈ పనికి అప్పు ఇవ్వవలసినదిగా ప్రభుత్వాన్ని సామర్లకోట పురపాలకసంఘం కోరే బదులు మంచినీటి సప్లయి మురికినీటి కాలవల నిర్మాణం పథకాలకు అప్పు ఇవ్వవలసిందిగా అడిగితే బాగుంటుంది."

రహదార్లశాఖ అడిగిన విరాళంలో సూటికి చొరు 27-8-0 భరించవలసినదిగా కాకినాడ, పెద్దాపురం పురపాలక సంఘాలను అడిగితే బాగుంటుందని శ్రీ సి. హెచ్. పద్మరాజు సూచించారు.

శెలవాస్టలో ఉన్న ఈ పురపాలక సంఘం ఈ పనికి అప్పుచేయడం సమంజసం కాదని శ్రీ ఎస్. వీర్రాజు అన్నారు.

పురపాలకసంఘం ఆదాయంలోంచి సిబ్బంది వేతనాలూ, ఇతర ఖర్చులూ పోగా మిగిలే రు 1 లక్ష పౌరులకు ప్రాథమిక సౌకర్యాలను ఏర్పాటు చెయ్యడానికైనా చాలదని శ్రీ బి. ఎల్. ఎన్. శాస్త్రి అన్నారు.

ఈ ఖర్చులో సామర్లకోట పురపాలక సంఘంతోపాటు కొంత భరించడం వీలుగా ఉంటుందేమో కాకినాడ పెద్దాపురం పురపాలక సంఘాలకు వ్రాసి తెలుసుకోవలసినదిగా కమిషనరును కోరుతూ సభలో తీర్మానించారు. ఈ సమస్యపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు అనధికార సంఘాన్ని యేర్పాటుచేశారు.

కీర్తిశేషులు శ్రీ ఎస్. వి. రామాచార్యులు చిత్రపటాన్ని గ్రంథాలయంలో శ్రీ కె. సోమసుందరశాస్త్రి ఆవిష్కరించారు. శ్రీ సి. వి. శంకర వందనసమర్పణ చేశారు.

కళింగపట్నం రేవు అభివృద్ధి

పురజనుల చర్చ

కళింగపట్నం, అక్టోబరు 26: పురజనులు నిన్న శ్రీ కె. శేఖరనారాయణ అధ్యక్షతనను సమావేశమై ఈ రేవు అభివృద్ధికీ, కార్మికుల నిరుద్యోగానికీ సంబంధించిన సమస్యలను చర్చించారు.

త్వరలో నిరుద్యోగులైన కార్మికుల మహాసభ జరపాలని నిశ్చయించి దీనవారితో ఆహ్వాన సంఘాన్ని నియమించారు. శ్రీయుతులు ఎం. ధర్మారావు, పి. వీరాస్వామి, సి. అప్పారావు, ఎల్. లక్ష్మణమూర్తి, కె. విశ్వనాథం.

ఆహారధాన్యాల ఉత్పత్తిదారుల మహాసభ

విజయవాడ, అక్టోబరు 28: ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల ఉత్పత్తిదారుల ప్రథమ మహాసభ గుడివాడలో నవంబరు 7 న జరుగుతుందని ఆంధ్ర కిసాన్ సమ్మేళనం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటసుబ్బయ్య ప్రకటిస్తున్నారు. శ్రీ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ జి. రంగా ప్రారంభంచేస్తారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, అక్టో 21: ఏలూరు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ హెచ్. వెంకటరావును నెల్లూరు (దక్షిణం) సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్‌గా శ్రీ వి. కోనయ్య స్థానే నియమించారు. శ్రీ కోనయ్య నెలూరు ఉత్తర ప్రాంత సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు. దక్షిణప్రాంత సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పదవిని అదనంగా నిర్వహిస్తున్నారు.

భీమవరం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రా శ్రీ వెంకటరామయ్య ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే పర్యంతిము, ఏలూరు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పదవిని అదనంగా నిర్వహిస్తారు.

తిరుపతి సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ డి. నారాయణయ్య నాయుడిని హైదరాబాదు సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయంలో శ్రీ జె. వి. సుబ్బారావుస్థానే, డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించారు.

కర్నూల్లో చేనేతకు సంబంధించిన ప్రాంతీయ మార్కెటింగ్ ఉద్యోగి శ్రీ డబ్ల్యు సుబ్బరామయ్యను తిరుపతికి బదిలీ చేసి, శ్రీ డి. నారాయణయ్య స్థానే డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారు.

హైదరాబాదు సహకారసంఘాల రిజిస్ట్రార్ కార్యాలయంలో డిప్యూటీ రిజిస్ట్రారుగాఉన్న శ్రీ జె. వి. సుబ్బారావును కడూలులో చేనేతకు సంబంధించిన ప్రాంతీయ ఉద్యోగిగా నియమించారు.

భీమవరం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రా శ్రీ వెంకటరామయ్య ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే పర్యంతిము, ఏలూరు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పదవిని అదనంగా నిర్వహిస్తారు.

తిరుపతి సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ డి. నారాయణయ్య నాయుడిని హైదరాబాదు సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయంలో శ్రీ జె. వి. సుబ్బారావుస్థానే, డిప్యూటీ రిజిస్ట్రార్

అభివృద్ధికి ఆంధ్రకు సహాయం

ఇదివరకే ఇచ్చామని కేంద్ర మంత్రి వివరణ

కాళహస్తి, అక్టోబరు 24: "ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధిపనులకోసం ఇప్పటికే చాలా ధనం ఇవ్వటం జరిగింది. అధిక ఆహారోత్పత్తి పథకం క్రింద మంజూరుచేసిన మొత్తాలుకాక, అదనపు భూమిని సాగులోకి తెచ్చేందుకూ, రైతులకు ఋణాలు ఇచ్చేందుకూ, నీటిపారుదల వసతుల అభివృద్ధికీ కూడా కేంద్ర ప్రభుత్వం ధనసహాయం చేసింది" అని కేంద్ర ప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే ఇక్కడి విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రసంగిస్తూ అన్నారు.

సభకు లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహించారు.

శ్రీ డే దక్షిణదేశంలో పర్యటిస్తూ, ముద్రాసునుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన వెంట సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు, అభివృద్ధిశాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ జి. సింహాద్రి ఉన్నారు. రాష్ట్ర పరిధిలోనుగ్రామం కాటూరువద్ద వీరికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. బలరామిరెడ్డి, జిల్లాకలెక్టరు, తదితర ఉద్యోగులు స్వాగతం చెప్పారు.

మంత్రి ముందు కోటారులో ఉన్న జాతీయ విస్తరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కేంద్రం నిర్వహిస్తున్న పనులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయనీ గ్రామస్థులు ఆయనకు వివరించారు. నీటిపారుదల వసతులు పెరిగేందుకు మరికొంత ఎక్కువధనం కేటాయించవలసిందని రైతుల తరఫున శ్రీ బలరామిరెడ్డి శ్రీ డేని కోరారు.

తరువాత మంత్రి ఇక్కడ ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రానికి తరలివచ్చారు. కేంద్రం ప్రధానాధ్యాపకుడు ఆయనకు, సిబ్బందికి పరిచయం చేసినవారికి ప్యాగతం పలికి కేంద్రానికి అనుబంధంగా నున్న వ్యవసాయ శిక్షణాన్నీ, వ్యవసాయ పనిముట్లను చూపించారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహిస్తూ ఇలా అన్నారు: "ఈ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. పాపానాయుడు పేరిట ఫ్యాక్టరీ, రేణిగుంటలో ఫ్యాక్టరీ తడుకుపేటలో ఫ్యాక్టరీ వస్తున్నవనీ, ఇవేకాక మరికొన్ని ఫ్యాక్టరీలెలకొల్పి పరిశ్రమలు కల్పించాలని లోగడ నిర్ణయించటం జరిగింది. ఈ ప్రాంతంలో కేంద్రప్రభుత్వం ఇప్పటికే అలాంటివేవీ ఏర్పాటు చేయలేదు. ధనాభావంవల్ల ఇంతవరకు కొగిశాలమిల్లు మాత్రమే నెలకొల్పుతున్నారు. శ్రీ డే ఈ విషయాన్ని పరిశీలించి తమకు సాయం చేయగలరని ఆశిస్తున్నాను. ఈ సమాధానంలో ఇలా చెప్పారు: "ప్రభుత్వం కొన్ని పనులకోసం ఇదివరకు మంజూరు చేసిన ధనం పూర్తిగా వినియోగించుకోటం జరగలేదు కనుక, ఇప్పుడు దానిని ముఖ్యమైనవాటికోసం వాడుకోవటం అవసరం. ఈ విషయాన్ని గూర్చి నేను హైదరాబాదులో చర్చిస్తాను. ఈ దిశలో ఇప్పటికే 20 సమీకృత పారిశ్రామిక కేంద్రాలను నెలకొల్పారు. శ్రీ అయ్యంగారు సూచించిన వివిధవిషయాలను క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో వాటిని అమలు జరిపేందుకు ప్రయత్నిస్తాను."

"అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకోసం శిక్షణ పొందుతున్నవారంతా, చిత్తశుద్ధితోనూ, దేశభక్తితోను జాతి సంక్షేమానికి పాటుపడాలి. క్షామను ఎప్పుడు డబ్బుతో కొలవకుండా ఉండటం వీరు నేర్చుకోవాలి. దేశం స్వయం పోషకం కాగలిగినవాడు పనిచేసేవారికి ఎక్కువజీతాలు ఇవ్వటానికి ఎవ్వరికీ అభ్యంతరం వుండదు. ఈ ఉద్యోగులు తామేదో తక్కువవారమనే భావాన్ని అలవరచుకోరాదు."

"ఈ కేంద్రంలో శిక్షణపొందేవారంతా గ్రామీణులకు వ్యవసాయం పశుపోషణ పాంథిక సంక్షేమం ఆరోగ్యం, పారిశుధ్యం, సహకార సంఘాలు పంచాయతీలు మొదలైన వాటిని గూర్చి ప్రాథమిక విషయాలను బోధించాలి. ఈపని చేయగలగటానికి గ్రామీణులతో స్నేహం అభివృద్ధి పరుచుకోవాలి"

శిక్షణ కేంద్రం ప్రధానాధ్యాపకుడు శ్రీ సి. వెంకటచలం వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

అయిదు నెలలుగా ఆరోగ్య శాఖాధికారి లేడు

భీమవరంలో పరిస్థితి

భీమవరం, అక్టోబరు 28: అయిదు నెలలుగా భీమవరం పురపాలక సంఘానికి ఆరోగ్య శాఖాధికారి లేడు; ఆ ఉద్యోగ విధులను కూడా కమీషనరే నిర్వర్తిస్తున్నారు.

ఇంతవరకూ ఈ పురపాలక సంఘ ఆరోగ్య శాఖాధికారులుగా ఇద్దరిని నియమించారట. మరి ఆ ఇద్దరూ ఇక్కడికి రాలేదు.

ఈ పట్టణంలో దాదాపు ఇరవై బియ్యం మిల్లులున్నవి. పురపాలక సంఘము అధీనంలో తొమ్మిది చదరపు మైళ్ళ ప్రాంతం ఉన్నది. ఇటువంటి పట్టణానికి ఇంతవరకూ ఆరోగ్యశాఖాధికారిని నియమించకపోవడం మరి ప్రజల దురదృష్టమేమో! (స్వ. వి.)

డబ్బును దుర్వినియోగం చేసినందుకు శిక్ష

తాడేపల్లిగూడెం, అక్టోబరు 21: 1951-52 లో తాడేపల్లిగూడెం రైతు సేవనులో ఉద్యోగంచేస్తూ రు 1 వెయ్యి దుర్వినియోగం చేసిన నేరానికి శ్రీ కె. వి. సీతురామ్‌కు 4 నెలల శిక్షను విజయవాడ ప్రత్యేక జడ్జి శ్రీ ఎస్. ఎఫ్. హుస్సేన్ యీనెల 19 న విధించారు. నేరారోపకుల తరఫున శ్రీ బడేటి వెంకటరత్నం, ముద్దాయి తరఫున శ్రీ ఎస్. వెంకటరావు వాదించారు.

పేదల సౌకర్యాలకు ప్రాముఖ్యం ఇవ్వండి

పురపాలకులకు సలహా

కడప, అక్టోబరు 20: పురపాలక సంఘాలూ, స్థానిక సంస్థలు చేసే ఖర్చులలో పేదల సౌకర్యాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు.

కడప పురపాలక సంఘం తరఫున ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి పౌర సన్మాన పత్రాన్ని పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జాగీర్దార్ రామచంద్రరావు సమర్పించారు. పథకు స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. రాఘవరెడ్డి కూడా వచ్చారు. పౌరసన్మానపత్రంలో ఇట్లా ఉన్నది: "ప్రస్తుత స్థానిక సంస్థల తీరూ-వాటి నిబంధనలూ ఇప్పటి ప్రజాస్వామిక సూత్రాలకుఅనుగుణంగా లేవు. ప్రభుత్వోద్యోగుల అనుమతి లేకుండా, ప్రజా ప్రతినిధులైన పురపాలక సంఘ సభ్యులు స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఇప్పటి నిబంధనలలో లేదు. అందువల్ల పౌరులకు ఇప్పటికంటే ఎక్కువ సౌకర్యాలను ఏర్పాటుచేసే అధికారాలు సభ్యులకు లభించడానికి అనుగుణంగా చట్టాన్ని సవరించాలి. లక్ష్మణస్వామి ముదలియార్ సంఘం సిఫార్సులను అమలుజరిపితే ఈ లోపం కొంత చక్కపడుతుంది. స్థానిక సంస్థల చట్టాన్ని తిరిగీ సవరించే కృషిలో సహాయపడవలసినదిగా మిమ్మల్ని కోరుతున్నాము."

పురపాలకుల అభిప్రాయాలకు విరుద్ధంగా శ్రీ సత్యనారాయణరాజు ఇట్లా సమాధానం చెప్పారు: "ఇప్పటి పరిమితాధికారాలతోనే పేదలకూ, వెనుకపడిన తరగతి ప్రజలకూ పురపాలకులు చాలా సౌకర్యాలు ఏర్పాటు చేయవచ్చు. పట్టణంలో మురికి పేటలు అసెవి ఉండడం సమాజానికీ, పురపాలకులకూ అవమానకరం. మురికి పేటలలో కొపురం వుండే హరిజనులకూ ఇతర వెనుకపడిన తరగతుల ప్రజలకూ మంచి నీళ్ళూ, ఉండడానికి ఇళ్ళూ - తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం అత్యావసరం. అంత ఎక్కువ డబ్బు ఖర్చు చేయనవసరం లేకుండా ఈ సౌకర్యాలను ఏర్పాటు చేయవచ్చు. కానీ, పన్నుల రూపంలో కలవారు పురపాలక సంఘాలకు ఎక్కువ ఆదాయం సమకూర్చుతున్నారనే కారణాన వారి సౌకర్యాలకే పురపాలకులు అధిక ప్రాముఖ్యం ఇస్తారు. పేదల అవసర సౌకర్యాలను నిర్లక్ష్యంచేసి అయినా సరే సిమెంటు రోడ్లవంటి వాటిని నిర్మిస్తారు. సమాజంలో ఇటువంటి అన్యాయాన్ని రుజువు చెయ్యడానికి పురపాలక సంఘ సభ్యులే కాగు. మన మందరమూ కూడా కృషి చెయ్యాలి."

"పురపాలక సంఘం చేసే ఖర్చులలో మురికి పేటలను బాగుచేసి అక్కడి ప్రజలకు అవసర సౌకర్యాలను ఏర్పాటుచేసే పథకాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి. పేదలకు సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో పోటీపడవలసినదిగా పంచాయితీలకూ, పురపాలక సంఘాలకూ విజ్ఞప్తి చేస్తున్నాను."

పురపాలక సంఘంలో పనిచేసే హరిజన ఉద్యోగులలో చాలామందికి ఉండడానికి ఇళ్ళూ, తాగడానికి మంచి నీళ్లూ ఏర్పాటుచేశామని సభాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ రహంతుల్లా వివరించారు. తక్కువ ఆదాయాలవాళ్ళకు ఇళ్ళు కట్టించే పథకం ప్రకారం ప్రభుత్వం అప్పులను మంజూరుచేస్తే మిగతా హరిజన ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యాలను ఏర్పాటు చేయిస్తామని వివరించారు. కడపలో పాలీటెక్నిక్ విద్యాలయాన్ని ఏర్పాటు చేయించే కృషికి సహాయపడవలసినదిగా అభ్యర్థించారు.

ఆదాయాభివృద్ధికి యత్నించుకోండి

పట్టణవాసులకు సలహా

నంద్యాల, అక్టోబరు 19: "పట్టణాలలో అభివృద్ధి పనులు జరగాలంటే పురపాలక సంఘాలూ, తదితర స్థానిక సంస్థల ఆదాయంపై ఆధారపడాలి. గ్రామాలలో వసూలు చేసే పన్నులను పట్టణాలలోని సౌకర్యాలకోసం ఖర్చు చెయ్యవద్దని శాసన సభ్యులు అంటున్నారు. కాబట్టి మీ ఆదాయాన్ని ఎక్కువ చేసుకోడానికి మీరే ప్రయత్నించాలి." అని చిన్న ఉద్యోగులు కోసం నంద్యాల పురపాలక సంఘం నిర్మించిన నివాసగృహాలకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీయుతులు పెండేకంటి వెంకటసుబ్బయ్య, మద్దూరు సుబ్బారెడ్డి, పి. రంగారెడ్డి కూడా ముఖ్యమంత్రి వెంట ఇక్కడికి వచ్చారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఆత్మకూరి నాగభూషణం, శ్రీయుతులు జి. వరసింహులు, జి. ఎస్. గుప్త, పసుపుల సుబ్బారాయలు, జి. వెంకటరెడ్డి గారలు స్వాగతం చెప్పారు.

పట్టణాలలోని ప్రజల సౌఖ్యాలతోపాటు గ్రామాలలోని ప్రజల సంగతి కూడా ప్రభుత్వం శ్రద్ధ వహించాలని స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

పంచాయతీ సభ్యుల పదవీకాలం

ఐదేళ్లు ఉండాలన్న ప్రతిపాదన పరిశీలన

కడప, అక్టోబరు 24: పంచాయతీ సభ్యుల పదవీకాలం "ఐదేళ్ళు" వుండాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో కలదని స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి యీనెల 19 న జరిగిన జిల్లా పంచాయతీ అధ్యక్షుల సమావేశంలో చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభించారు.

శ్రీ అలూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. శ్రీ పి. రమణారెడ్డి స్వాగతమిస్తూ త్వరలో యీ జిల్లాలో పంచాయతీల సంఖ్య 600 వరకు పెరగగలదని తెలిపారు. ద్వితీయ శ్రేణి పంచాయతీలకుకూడా రాష్ట్రపతి ఎన్నికలలో ప్రాతినిధ్యం వుండాలని సూచించారు.

ముఖ్యమంత్రి ప్రారంభించేస్తూ సమాజ సంక్షేమ, జాతీయవిస్తరణ కేంద్రాలద్వారా జరిగే అభివృద్ధి పనులకు పంచాయతీలు పూర్తి సహకారమిచ్చి తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. గ్రామాలలో కక్షలు, ఎన్నికల ఆవేశాలు మరచి పరస్పరం సహకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూసంస్కరణలు అధికోత్పత్తికి దోహదమిస్తాయని, బస్సుల జాతీయం ప్రభుత్వానికి డబ్బు సమకూర్చుతుందని అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మాటాడుతూ పంచాయతీల పరిపాలన సవ్యంగా జరగకపోవడానికి ధనాభావమే కారణమని సాకు చెప్పరాదని కోరారు. పురోభివృద్ధి సాధించాలన్న దృఢమైన ఆకాంక్ష గనుక వుంటే ఎన్ని అడ్డంకులనైనా అధిగమించవచ్చన్నారు. జిల్లా బోర్డులస్థానే జాతీయ విస్తరణ కేంద్ర మండలుల ఏర్పాటుపద్ధతిని వివరించారు. పంచాయతీ సభ్యుల పదవీకాలం ఐదేళ్ళు వుండాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.

అధ్యక్షులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు గ్రామప్రజల తీర్పు అన్నారు. పేదల వెనుకబడిన తరగతుల స్థితిగతుల అభివృద్ధికి తగు పథకాలు అమలుచేయాలని కోరారు.

సమర్థతతోను, తృప్తికరంగాను, పరిపాలన నిర్వహించిన పంచాయతీలకు బహుమతుల పంపకం జరిగింది.

నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు- శ్రీ పి. రమణారెడ్డి, ఉపాధ్యక్షులు- శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి-శ్రీ పి. నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శి-శ్రీ డి. మునెయ్య, కోశాధికారి-శ్రీ పి. టి. వీరారెడ్డి, సభ్యులు-శ్రీయుతులు పుల్లారెడ్డి, వెంకటచెట్టి, ఆర్. సీతారామయ్య, బి. కె. సుబ్బారెడ్డి, యస్. హుస్సేన్ సాహెబ్.

శ్రీ రమణారెడ్డి వందనమర్పించారు.

"నాయకులుగా తయారుకండి"

విద్యార్థులకు ముఖ్యమంత్రి సలహా

కడప, అక్టోబరు 20: మంచిపౌరులుగానూ, నాయకులుగానూ తయారు కావలసినదిగా శ్రీ రామకృష్ణ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సలహాచెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఇక్కడికివచ్చి శ్రీ రామకృష్ణ ఉన్నత పాఠశాలను చూడడానికి వెళ్లారు. అక్కడ చక్కగా ఏర్పాటయిన కౌర్య క్రమాలలో పాల్గొనేందుకు వ్యవధి లేనందుకు ముఖ్యమంత్రి విచారం ప్రకటించి, పండితులనూ, కవులనూ ప్రోత్సహిస్తున్నందుకు వారిని అభినందించారు.

నాయకులకు పాఠశాల అధికారులు స్వాగతంచెప్పారు. విద్యార్థులు గౌరవాభివందనం చేశారు.

హిందీలో స్వాగతపత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించారు.

కనగుదురులో పాఠశాల ప్రారంభోత్సవం

ఇక్కడికి 80 మైళ్లలోఉన్న కనగుదురుగ్రామంలో పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 19 వ తేదిన ప్రారంభోత్సవం చేశారు. స్థానికాభివృద్ధి పథకంగా ఆ భవనాన్ని నిర్మించారు. గ్రామస్థుల ఉత్సాహాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. సరంజామా సమకూర్చి సహాయం చేయడం ద్వారానో, విరాళాలు ఇచ్చో, లేకపోతే శ్రమదానంద్వారానో కావలసిన సౌకర్యాలన్నింటినీ ఏర్పాటు చేసుకోవలసినదిగా గ్రామస్థులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. ఇంకా ఇట్లా అన్నారు: "అవసర తగాదాలను కట్టిపెట్టి పరస్పర సహకారదృష్టితో పనిచెయ్యండి. స్థానికాభివృద్ధి పథకాల ప్రకారం జరిగే పనులవల్ల మీకు చాలా ప్రయోజనాలుంటవి. కరువు వస్తుందేమోనని భయపడకండి. ప్రభుత్వం చేయగలిగిన సహాయమంతా చేస్తుంది."

జిల్లా పరిపాలకుల శాఖాధికారి శ్రీ రాయుళింగ వందనసమర్పణ చేశారు.

రు. 1 కోటి తగ్గించాలి

ఈయేటి ప్రణాళిక ఖర్చులు

హైదరాబాదు, అక్టోబరు 26: రెండవ పంచవర్షప్రణాళిక పనులకోసం ఈయేడు చేసే ఖర్చును రు. 86 కోట్ల నుంచి రు. 84 కోట్లకు తగ్గించవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని ప్రణాళికల నిర్ధారణ సంఘం కోరింది. ఇవాళ్ళ శాసనసభ ప్రశ్నోత్తరాలసమయంలో ప్రణాళికలశాఖామంత్రి శ్రీ వలూరి బసవరాజు ఈ సంగతి చెప్పారు.

విద్యుచ్ఛక్తి సప్లయిఖర్చును రు. 6.8 కోట్లనుంచి రు. 5.8 కోట్లకు తగ్గించటం ద్వారా ఈ రు. 1 కోటి తగ్గింపు సాధ్యంకాగలదని రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వంసూచించిందని మంత్రి వివరించారు.

రెండవపంచవర్షప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తిపథకాలకు మొత్తం రు. 27 కోట్లు కేటాయించారని ఈ సందర్భంలో వచ్చిన ఇతరప్రశ్నలకు ప్రణాళికలశాఖామంత్రి సమాధానం చెప్పారు. ఈ మొత్తంలో రెండవప్రణాళిక మొదటి సంవత్సరంలో రు. 9 కోట్లు ఖర్చు చేశారు.

బీడీలను తయారుచేసే పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల కనీసవేతనాలకు సంబంధించిన ప్రస్తుత చట్టం చెల్లదని హైకోర్టు తీర్పుచెప్పింది. అందువల్ల ఆ చట్టాన్ని సవరించవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని కార్మిక సంక్షేమశాఖ మంత్రి ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. భవనాల నిర్మాణం, రోడ్లు వెయ్యడం, క్వారీపనిలో పనిచేసే కార్మికుల కనీసవేతనాలను ప్రభుత్వం నిర్ణయించిందని కూడా మంత్రి చెప్పారు.

పశుసంపద అభివృద్ధికోసం రాష్ట్రం మొత్తంలో 15 కృత్రిమ జీవోత్పత్తి కేంద్రాలున్నవని ఒక ప్రశ్నకు వ్యవసాయశాఖ మంత్రి జవాబు చెప్పారు. 1955-56 లో ఈ కేంద్రాలలో 6,061 ఆవులకు చికిత్సచేశారు.

శిక్షణపొందిన ఉద్యోగులు చాలా వంతమంది లేకపోవడంవల్ల ఇంకా ఎక్కువగా ఇటువంటి కేంద్రాలను ఏర్పాటుచేయడం సాధ్యంకాలేదని ఈ సందర్భంలో వచ్చిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

గవర్నరు అతిథి సత్కార ఖర్చులు

హైదరాబాదు, అక్టోబరు 27: అతిథులను సత్కరించడం వంటి వాటికోసం గవర్నరు చేసే ఖర్చులను గవర్నరు వేతనం బిల్లులో కలిపేబదులు గవర్నరుచేసే అటువంటి ఖర్చులకోసం ప్రత్యేకనిధిగా ఏర్పాటు చేయడమో లేకపోతే అవసర ఖర్చుల నిధివంటిదానిని ఏర్పాటు చేయడమో సమంజసమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారతి ప్రభుత్వం సూచించింది.

కేంద్ర ప్రభుత్వం సూచించిన వాటిలో అవసర ఖర్చుల పద్దుగా వీలుగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందువల్ల 1956 మార్చిలో ఏర్పాటు చేసిన గవర్నరు అతిథి సత్కారనిధిని రద్దుచేసి, గవర్నరుకు అయ్యే అతిథిసత్కార ఖర్చులవంటివాటికి గవర్నరు సైనిక కార్యదర్శి బిల్లులను తయారుచేసి ప్రభుత్వంనుంచి ఆయా ఖర్చులను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇందుకు బదులుగా ఇచ్చిన రు 12 వేలనూ మళ్ళీ జమకట్టే సందర్భంలో శాసనసభ ఆమోదం పొందడం అవసరమని అకౌంటెంట్ జనరల్ సూచించారు. అవసరనిధినుంచి లోగడ ఈ రు 12 వేలు మంజూరు చేశారు. అందువల్ల ఇప్పుడు శాసనసభలో ప్రతిపాదించిన 1957-58 అదనపు బడ్జెట్ పద్దులలో రు 12 వేలు ప్రభుత్వం చేర్చింది.

భూమి సంస్కరణల ఆలోచన వద్దు

పశ్చిమగోదావరి ఉత్పత్తిదారుల విజ్ఞప్తి

భీమవరం, అక్టోబర్ 24: భూమి సంస్కరణలను అమలులోకి తీసుకువచ్చే ఆలోచనను విరమించి, ప్రస్తుత భూవసతిని యథాతథంగా ఉంచి అంచలవారీ పన్ను విధించవలసినదిగా ప్రభుత్వానికి పశ్చిమ గోదావరి జిల్లా ఉత్పత్తిదారుల సమావేశం విజ్ఞప్తి చేసింది. శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు అధ్యక్షత వహించారు. సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చారు. తీర్మానాన్ని శ్రీ ముల్లా రెడ్డి శేషగిరిరావు ప్రతిపాదించగా శ్రీయుతులు విజయ నరసింహరాజు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి పులవర్తి సుబ్బారావు వేగేశన సోమరాజు, కపిలజోగి జగన్నాథరావుగారలు బలపరిచారు.

దక్షిణ ఆహారమండలమంతటా బస్తా ధాన్యం రు 24 గా నిర్ణయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరా[illegible] కాలేరు ముందు ప్రమాదం నివారణే, అల[illegible] ప్రభుత్వం వెంటనే తగు ఏర్పా[illegible] అవసరమని శ్రీ ముల్లా[illegible] వివరించారు.

మాజీ రజాకార్లతో కమ్యూనిస్టుల పొత్తు

కమ్యూనిస్టు నాయకుని ఆరోపణ

హైదరాబాదు, అక్టోబరు 24: హైదరాబాదుజిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ప్రజావ్యతిరేకశక్తులతోనూ, ఆఖరికి మాజీ రజాకార్లతోనూ చేతులు కలుపుతున్నారని ఆ జిల్లా ప్రముఖ కమ్యూనిస్టు శ్రీ ఎం. జగన్నాథరావు (ఇబ్రహీంపట్నం) వెల్లడిస్తున్నారు.

శ్రీ జగన్నాథరావు కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ ఇవాళ ఈ దిగువ ప్రకటన చేశారు.

"హైదరాబాదు కమ్యూనిస్టులు ఈ మధ్య-ప్రజావ్యతిరేకులతోనూ, మాజీ రజాకార్లతోనూ, కలిసి వాళ్ళ సహాయంతో, ఇబ్రహీంపట్నం తాలూకాలోని పులిమామిడి, బచ్చుపల్లి గ్రామస్థులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ ఉద్యమాన్ని బలపరుస్తున్నామనే పేరుతో ఇదంతా చేస్తున్నారు. ఇది ఉద్రిక్తతకు, దౌర్జన్యానికి దారితీస్తోంది. మొన్న మంగళవారంనాడు నన్ను హత్య చేయడానికి జరిగిన ప్రయత్నమే ఇందుకు ఉదాహరణ. ఆంధ్ర మహాసభద్వారా, కమ్యూనిస్టుపార్టీద్వారా, నేనూ, నా కుటుంబమూ ప్రజాఉద్యమాలలో పాల్గొన్నాము. నాతో సేవకు, త్యాగానికి కమ్యూనిస్టు వాయకులు ఇవ్వదలచిన బహుమానం ఇది. బచ్చుపల్లి మాలీపటేల్, పట్వారీలు అక్రమంగా, దౌర్జన్యంగా వ్యవహరిస్తు ప్రజలను దోపిడీ చేస్తున్నారని మేము ప్రభుత్వానికి చేసిన ఫిర్యాదులు ఉపసంహరించుకోవాల్సిందిగా జిల్లా కమ్యూనిస్టు వాయకులు మాపై ఒత్తిడి తెస్తున్నారు. మేము నిరాకరించడంతో, నన్ను హత్యచేయాలనే ప్రయత్నం జరిగింది."

"రాష్ట్రపార్టీ వాయకులు వెంటనే జోక్యం కల్పించుకొని, జిల్లాపార్టీ కార్యకర్తలలో గొంతులుకోసుకొనే దాకా వచ్చిన విభేదాలను సర్దుబాటు చేయకపోతే, కమ్యూనిస్టు ఉద్యమం దెబ్బతిని, పార్టీ గూండాల చేతుల్లోకి పోతుంది. అల్లా జరిగితే ఆ బాధ్యత పార్టీ నాయకత్వానిదే. ప్రభుత్వం కూడా అప్రమత్తత వహించి, ఇటువంటి రౌడీశక్తులను నిర్మూలించి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడాలని నా విజ్ఞప్తి."

అల్పసంఖ్యాకులకు మన్నన

సహకార కార్యకర్తలకు రంగాగారి సలహా

నిడుబ్రోలు, అక్టోబరు 20: "అధిక సంఖ్యాకులకు నిర్ణయాలను ఆధారంగా చేసుకుని నడిచే ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఇమిడిఉన్న దోషాలను సాధ్యమైనంతవరకు తగ్గించి సహకారోద్యమాన్ని నిర్వహించటం అవసరం. ఇంగ్లాండ్, స్వీడెన్, డెన్మార్క్, హాలండ్ దేశాలలోని సహకారోద్యమాలు నిర్విఘ్నంగాకొనసాగటానికి గల కారణం అక్కడి అల్పసంఖ్యాకుల భావాలకు గౌరవం లభించటమేనని స్పష్టమైంది. మనమంతా కూడా ఈ విధానాన్నే అనుసరించి సహకార ప్రజాస్వామ్యాన్ని పాతించటానికి కృషి చెయ్యాలి." అని శ్రీ ఎన్. జి. రంగా అంతరాతీయ సహకార వారోత్సవాలను పురస్కరించుకుని సహకార కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"ఈనాడు మనం నిర్వహిస్తున్న సహకారోద్యమం నియంతృత్వ విధానాలకు లొంగిపోకుండా సంరక్షించుకోవాలి. "సహకార విధానం" అనే మాటలను కొన్ని సందర్భాలకు పొసగకుండా కూడా వాడి, వాటి అసలు అర్థాన్నే మరుగుపరచటం ఏమంత కష్టమైన పని కాదని తేలిపోయింది. ఇంతవరకు భారతదేశంలో కళాకారుల అవసరాలకు సంబంధించినంతవరకూ సృజనాత్మకమైన విధానాన్నే పాటిస్తున్నారని చెప్పవలసి ఉంటుంది. అంటే వీరికి కావలసిన ముడిపదార్థాలు, పెట్టుబడి ఖర్చులు, ఆధునిక పనిముట్లు, విక్రయ వసతులు మొదలైనవాటిని సహకార సంఘాలద్వారా సరఫరా చేసి, వారి ఇండ్లలో వారు తమ ఇష్టమువచ్చిన రీతిగా వస్తువులను ఉత్పత్తిచేయటానికి అవకాశం కలిగిస్తున్నారు. ఈవిధంగా కోటిమందికి పైగాఉన్న చేనేత పారిశ్రామికుల పురోభివృద్ధికి తోడ్పడటం జరిగింది. భారతి ప్రణాళికా సంఘం రైతుల సమస్యలపట్ల మాత్రం ఈ విధానాన్ని అనుసరించటం లేదు. వ్యవసాయంలో సహకార విధానానికి గల పాత్రను ఈ సంఘం తప్పుగా అర్థం చేసుకున్నది. ప్రజాస్వామ్య పద్ధతులతోను, స్వతంత్రంగాను ఉండే వికేంద్రీకరణమైన రైతాంగ ఆర్థికవ్యవస్థకు మారుగా చైనా అడుగుజాడలలో సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చెయ్యాలని ప్రణాళికాసంఘం భావించింది. ఈ నూతన విధానం చైనాలో హింసాయుత వాతావరణంలోంచి రూపొందిన విషయం విస్మరించారాదు."

"ఈ పరిస్థితులలో భారతదేశంలోని ప్రతి సహకార కార్యకర్తా, కళాకారుల పురోభివృద్ధికి దోహదం చేకూర్చిన విధానంయొక్క విశిష్టతను గుర్తించి, ఆ విధానాన్నే ఇతరత్రా కూడా అనుసరించవలసిందని ప్రభుత్వాన్ని అర్థించాలి. నిజమైన సహకార విధానాన్ని అనుసరించటానికి భారతదేశం చేసే కృషిని ఈ [illegible] జరిగే సహకార [illegible] వారలగలవని ఆశిస్తున్నాను."

"నిర్మాణాత్మక కృషి చెయ్యండి

విద్యార్థులకు విజ్ఞప్తి"

కడప, అక్టోబరు 23: దైవందిన రాజకీయాలలో పాల్గొనవద్దని విద్యార్థులకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు. ఈనెల 20 వ కడప జిల్లా విద్యార్థి కాంగ్రెసు సమావేశంలో శ్రీ సత్యనారాయణరాజు ప్రసంగించారు. సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

"స్వరాజ్యం రాక పూర్వం మాదిరిగా ఇప్పుడు విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనడం అవసరమనీ, సోషలిస్టు సమాజ వ్యవస్థను అమలులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు వ్యవహరించడం అవసరమనీ శ్రీ సత్యనారాయణరాజు వివరించారు. ఇంకా ఇట్లా విజ్ఞప్తిచేశారు: "గ్రామాల పునర్నిర్మాణం, సాంఘిక సేవా కార్యక్రమాల వంటి వాటిలో పాలొనడంద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ప్రయత్నించాలి. అనవసర విద్వేషాలనూ

గంటల పంచాంగం

హేమలంబ సం॥ కార్తిక శు॥ పంచమి 1957 సం॥ అక్టోబరు 29 మంగళవారం సూ॥ పంచమి రా 3-27 పూపా 7-34 వర్జ్యం 16-11 ల 17-55 కు.

శు॥ అష్టమి అక్టోబరు 30 బుధవారం బు॥ అష్టమి రా 5-16 ఉపా 9-27 వర్జ్యం 13-51 ల 15-37 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు చేయవలె యొకరించిన
పరవశత యుపాయము తన మనంబున కగు దా
పాదులను పని సేయుటకిని
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

హేమలంబ సం॥ కార్తిక శు॥ పంచమి
మంగళవారం

రష్యా రక్షణమంత్రి

సోవియట్ రక్షణమంత్రి పదవినుంచిమార్షల్ ఝుకోవ్‌ను తొలగించి మార్షల్ మలినోవిస్కీని ఆ పదవికి నియమించినట్లు టాస్ వార్తా సంస్థ వెల్లడించింది. మార్షల్ ఝుకోవ్ భవిష్యత్తును గురించి పశ్చిమ రాజ్యాల్లోనూ, తూర్పు యూరప్ దేశాల్లోనూ ఊహాగానం ప్రారంభమైంది. కొద్ది రోజులలోనే శ్రీబుల్గానిన్ స్థానే శ్రీ ఝుకోవ్ రష్యా ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వున్నట్లు కన్పిస్తుంది. ఈ విధమైన మార్పులు ఎన్ని జరిగినా శ్రీ కృష్చేవ్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానాధికారిగా వున్నంతవరకూ రష్యా విధానాల్లో మార్పేమీ వుండదు.

శాంతిదూత నెహ్రూ

అమెరికా పత్రిక ప్రపంచ సర్వేఫలితం

న్యూయార్క్, అక్టోబరు 27: భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను శాంతిదూతగా ప్రపంచంలోని ప్రతిదేశమూ గుర్తించినట్లు న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక జరిపిన ప్రపంచ సర్వేవల్ల తేలింది. ప్రపంచశాంతికి మనస్ఫూర్తిగా కృషిచేసే వారిలో ఉన్నతస్థానాన్ని ప్రతిశేషంలోనూ కొంతమంది శ్రీ నెహ్రూకు ఇచ్చారు.

ఈ సర్వేవల్ల తేలిన మరోవిషయం ఏమంటే శ్రీ నెహ్రూతోపాటు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కూడా ప్రతిదేశంలోనూ తెలుసునని.

ఏ రాజకీయ వాయకుడు శాంతికోసం అధికంగా కృషిచేస్తున్నాడనే ఒక ఒక ప్రశ్నపై ఈ సర్వే జరిగింది. నోబుల్ శాంతిబహుమానం ప్రకటన వెలువడడానికీ, స్పుత్నిక్‌ను వదలడానికీ ముందు ఈ సర్వే జరిగింది. యూరప్ దేశాలలో శ్రీ నెహ్రూకన్నా ఐసెన్‌హోవర్‌ను అధికంగా గుర్తించారు. కాని జపాన్‌లో శ్రీ నెహ్రూకు అత్యున్నతి స్థానాన్నీ, ఐసెన్‌హోవర్‌కు కట్టకడపటి స్థానాన్నీ ఇచ్చారు. మరికొన్ని చోట్ల హామర్‌షెల్‌ను, పోప్‌ను కూడా శాంతికి కృషి చేసినవారిగా పేర్కొన్నారు. కాని వీరికన్నవారికీ శ్రీ నెహ్రూకు కలిగిన గౌరవం దక్కలేదు.

రష్యా నాయకుల ఆత్మవిశ్వాసం

బెవాన్ ప్రశంస

న్యూయార్క్, అక్టోబరు 27:— శ్రీ కృష్చేవ్ మొదలైన రష్యా నాయకులు ఒక సంవత్సరం క్రిందటికన్నా ఇప్పుడు అధిక ఆత్మవిశ్వాసంతో ఉన్నారని బెవిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు శ్రీ బెవాన్ అన్నారు. ఈ గోష్ఠిని లండన్‌లో ఫిల్మ్‌తీశారు.

ఆత్మవిశ్వాసం అధికం కావడం అన్నది అత్యంతమూ అభిలషణీయమైన విషయమనీ, ఇందువల్ల బెదిరింపులకు స్థానం ఉండదనీ ఆయన అన్నారు. అమెరికా విధానాన్ని సరిగా అవగతం చేసికోలేదనీ, బ్రిటన్, అమెరికాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేందుకు తాము అమెరికా వెడుతున్నామనీ అన్నారు. విదేశీ వ్యవహారాలలో అమెరికా ప్రభావం అధికంగా ఉందనీ, ఆదేశంతో సాధ్యమైనంతవరకూ సహకరించి కృషిచేయాలనీ అన్నారు. అమెరికాతో సుహృద్భావ సంబంధాలను నెలకొల్పుకోనేందుకు రష్యానాయకులు హృదయపూర్వకంగా వాంఛిస్తున్నారనీ, ఈ జిపుపై బ్రిటన్ దాడివిషయం ముందుగా అమెరికాకు తెలుసునని వారు భావిస్తున్నారనీ తెలిపారు.

ఈ భావం సరికాదని తాము శ్రీ కృష్చేవ్‌కు చెప్పినా, ఫలితం ఏమీ కలగలేదన్నారు.

రష్యాతో సంప్రదింపులు

మాక్మిలన్ వైముఖ్యం

లండన్, అక్టోబరు 27 : రష్యాతో అగ్రరాజ్యాల సమావేశం జరపడానికి తాము సుముఖంగా లేమనీ, ఈ సంప్రదింపులు సఫలంకాని సమయంలో జరపడం వల్ల ఫలితం ఏమీ ఉండదనీ వాషింగ్టన్ నుండి తిరిగివచ్చిన అనంతరం లండన్ విమానాశ్రయంలో మాట్లాడుతూ బ్రిటిషు ప్రధాని మాక్మిలన్ అన్నారు. ఈయనతో బ్రిటిషు విదేశాంగమంత్రి శ్రీ లాయిడ్ కూడా వచ్చారు.

ఇదివరలో ఎంతో ఆశతో రెండు పార్టులు జెనీవా సమావేశాలకు హాజరయ్యాయనీ, కాని ఒప్పందం కుదిరే అవకాశాలు లేక, సంప్రదింపులు విఫలం కావడం వల్ల మరింత ప్రమాదకర స్థితి ఏర్పడుతుందనీమాక్మిలన్ అన్నారు. తమ అట్లాంటా సంప్రదింపులు ఎంతో సఫలమయ్యాయన్నారు.

పదవినుంచి మార్షల్ ఝుకోవ్ తొలగింపుకు ఈమార్పులే కారణమైవుంటే, వారు త్వరలోనే మరొకపదవిని స్వీకరింపవచ్చును. ప్రస్తుత ప్రధాన మంత్రి శ్రీ బుల్గానిన్ భవిష్యత్తును గురించి కొంతకాలం క్రితం అనేక వదంతులు ప్రచారమైనవి. వార్సా నుంచి ప్రచారమవుతున్న వార్తలను బట్టి శ్రీ బుల్గానిన్ స్థానే శ్రీ ఝుకోవ్ రష్యా ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వున్నట్లు కన్పిస్తుంది. ఈ విధమైన మార్పులు ఎన్ని జరిగినా శ్రీ కృష్చేవ్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానాధికారిగా వున్నంతవరకూ రష్యా విధానాల్లో మార్పేమీ వుండదు.

శాంతిదూత నెహ్రూ

అమెరికా పత్రిక ప్రపంచ సర్వేఫలితం

న్యూయార్క్, అక్టోబరు 27: భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను శాంతిదూతగా ప్రపంచంలోని ప్రతిదేశమూ గుర్తించినట్లు న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక జరిపిన ప్రపంచ సర్వేవల్ల తేలింది. ప్రపంచశాంతికి మనస్ఫూర్తిగా కృషిచేసే వారిలో ఉన్నతస్థానాన్ని ప్రతిశేషంలోనూ కొంతమంది శ్రీ నెహ్రూకు ఇచ్చారు.

ఈ సర్వేవల్ల తేలిన మరోవిషయం ఏమంటే శ్రీ నెహ్రూతోపాటు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కూడా ప్రతిదేశంలోనూ తెలుసునని.

ఏ రాజకీయ వాయకుడు శాంతికోసం అధికంగా కృషిచేస్తున్నాడనే ఒక ఒక ప్రశ్నపై ఈ సర్వే జరిగింది. నోబుల్ శాంతిబహుమానం ప్రకటన వెలువడడానికీ, స్పుత్నిక్‌ను వదలడానికీ ముందు ఈ సర్వే జరిగింది. యూరప్ దేశాలలో శ్రీ నెహ్రూకన్నా ఐసెన్‌హోవర్‌ను అధికంగా గుర్తించారు. కాని జపాన్‌లో శ్రీ నెహ్రూకు అత్యున్నతి స్థానాన్నీ, ఐసెన్‌హోవర్‌కు కట్టకడపటి స్థానాన్నీ ఇచ్చారు. మరికొన్ని చోట్ల హామర్‌షెల్‌ను, పోప్‌ను కూడా శాంతికి కృషి చేసినవారిగా పేర్కొన్నారు. కాని వీరికన్నవారికీ శ్రీ నెహ్రూకు కలిగిన గౌరవం దక్కలేదు.

రష్యా నాయకుల ఆత్మవిశ్వాసం

బెవాన్ ప్రశంస

న్యూయార్క్, అక్టోబరు 27:— శ్రీ కృష్చేవ్ మొదలైన రష్యా నాయకులు ఒక సంవత్సరం క్రిందటికన్నా ఇప్పుడు అధిక ఆత్మవిశ్వాసంతో ఉన్నారని బెవిజన్ గోష్ఠిలో మాట్లాడుతూ బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు శ్రీ బెవాన్ అన్నారు. ఈ గోష్ఠిని లండన్‌లో ఫిల్మ్‌తీశారు.

ఆత్మవిశ్వాసం అధికం కావడం అన్నది అత్యంతమూ అభిలషణీయమైన విషయమనీ, ఇందువల్ల బెదిరింపులకు స్థానం ఉండదనీ ఆయన అన్నారు. అమెరికా విధానాన్ని సరిగా అవగతం చేసికోలేదనీ, బ్రిటన్, అమెరికాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేందుకు తాము అమెరికా వెడుతున్నామనీ అన్నారు. విదేశీ వ్యవహారాలలో అమెరికా ప్రభావం అధికంగా ఉందనీ, ఆదేశంతో సాధ్యమైనంతవరకూ సహకరించి కృషిచేయాలనీ అన్నారు. అమెరికాతో సుహృద్భావ సంబంధాలను నెలకొల్పుకోనేందుకు రష్యానాయకులు హృదయపూర్వకంగా వాంఛిస్తున్నారనీ, ఈ జిపుపై బ్రిటన్ దాడివిషయం ముందుగా అమెరికాకు తెలుసునని వారు భావిస్తున్నారనీ తెలిపారు.

ఈ భావం సరికాదని తాము శ్రీ కృష్చేవ్‌కు చెప్పినా, ఫలితం ఏమీ కలగలేదన్నారు.

ఏలూరు పుర అభివృద్ధి

(1 వ పుట తరువాయి)

భిన్నంగా శ్రీ వెంకటరామయ్య సభ్యత్వాన్ని పునరుద్ధరించడానికి నిరాకరిస్తూ ఈ పురపాలక సంఘం లోగడ తీర్మానించింది. దానిమీదట ఆయన దావా వేసుకొని తన సభ్యత్వం రద్దు కాకుండా చేసుకున్నారు. అంతటితో సైనా ఆగకుండా శ్రీ వెంకటరామయ్య పురపాలక సంఘానికి డబ్బే దొరకొయీ ఉన్నారనే కారణాన మళ్ళీ ఆయన సభ్యత్వం కోల్పోయినారని పురపాలక సంఘానికి తెలియచెయ్యకుండానే కమీషనరు తనంతట తమ చర్యతీసుకున్నారు. దానిమీదట శ్రీ వెంకటరామయ్య మళ్ళీ దావాకు వెళ్ళారు. రెండుదావాలలోనూ పురపాలక సంఘానికి వ్యతిరేకంగానే తీర్పు వచ్చింది. పురపాలక సంఘానికి ఇప్పటికే చాలాఖర్చుయింది. ఇప్పుడు మళ్ళీ హైకోర్టుకు అప్పీలుకువెళితే రు 1 వెయ్యికి తిక్కన ఖర్చుకాదు. పాటి సభ్యుని సభ్యత్వాన్ని పోగొట్టేందుకని ప్రజలపెబ్బనుంచి ఇంతడబ్బు పురపాలక సంఘం వెచ్చించడం న్యాయం కాదు. తీర్పులో కమీషనరు చర్యను జడ్జి విమర్శించారు. కమీషనరు పై చర్యతీసుకోవాలన్నారు. కావాలంటే కమీషనరు చర్యను సమర్థిస్తూ చర్య తీసుకొనవసరం లేదని తీర్మానిస్తే సరిపోతుంది. ఇంతటితో ఇక ఈ వ్యవహారాన్ని కట్టిపెడితే బాగుంటుంది."

పురపాలక సంఘ సభ్యుడుగా తన విధులను శ్రీ వెంకటరామయ్య సక్రమంగా నిర్వర్తించలేదు కనుక తమ ఇష్టం ప్రకారం మరొకరిని ఎన్నుకునే అవకాశం ఆవార్డు ప్రజలకు ఇచ్చేఉద్దేశంతోనే అప్పుడు అధికారంలోఉన్న కమ్యూనిస్టులు శ్రీ వెంకటరామయ్య సభ్యత్వాన్ని పునరుద్ధరించడానికి ఒప్పుకోలేదని శ్రీ మధ్యాన్నపు హనుమంతరావు ఇట్లా వాదించారు: "ఒక సిద్ధాంతం ఆపరాగా జరిగిన ఈ చర్య ఎన్నటికీ అసమంజసం కాదు. ఈ చర్యను సమర్థించేందుకు అవసరమైతే హైకోర్టుదాకాకూడా వెళ్ళవలసిందే."

శ్రీ వెంకటరామయ్య సభ్యత్వాన్ని పునరుద్ధరించటంతోపాటు కమీషనరు మీద కొన్ని అభాండాలనుకూడా తీర్పులో జడ్జి వేశారని శ్రీ అత్తిలూరి సర్వేశ్వరరావు అన్నారు. హైకోర్టు దాకాఫళితాన్ని తెచ్చుకోవలసిందేనన్నారు.

హైకోర్టుకు అప్పీలు చేయడానికి వ్యతిరేకంగా శ్రీ పైడా వెంకటరత్నం, అనుకూలంగా శ్రీ మోతే కృష్ణారావు, శ్రీమతి విరమూచ సేని విమలాదేవి మాట్లాడారు.

ఎన్నుకున్నారుగా మరి!

ఇది తమకు సంబంధించిన వ్యవహారమే అయినా సభ్యత్వధర్మంప్రకారం మాట్లాడవలసిచ్చిందంటూ శ్రీ వెంకటరామయ్య ఇట్లా చెప్పారు: "ఒక సిద్ధాంతంప్రకారం నా సభ్యత్వాన్ని రద్దుచేశామని కమ్యూనిస్టుపక్షం చెబుతుంది. ప్రజాసేవలో చేయవలసినపనులు నేను చెయ్యలేదు కనుక అవిధంగా తీర్మానించామని వారు అంటున్నారు. నా నియోజకవర్గంనుంచి నేను ఎన్నికకావడం ఇదే మొదటిసారికాదని కమ్యూనిస్టులు గుర్తుంచుకోవాలి. లోగడ నాలుగుసార్లు నా నియోజకవర్గంలోని వోటర్లు నాపై విశ్వాసంఉంచి నన్ను ఎన్నుకున్నారు. మరి సేవచేయకపోతే ప్రజలు ఎందుకని ఎన్నుకుంటారూ? హేజరైన పాత్యులను విచారించి జడ్జి తీర్పు చెప్పారు."

"జిల్లాబిడ్డి తీర్పుపై తీర్పు చెప్పే అధికారం ఇంతకుముందుసమావేశంలో మాట్లాడినసభ్యులకు ఉన్నదని నాకు తెలియగు. కావాలంటే అప్పీలుచేయండి - కానీ అందుకోసం ప్రజల డబ్బు ఖర్చు చేయవద్దు. పురపాలక సంఘం అధ్యక్షుడూ, కమీషనరూ తమ సొంత ఖర్చులతో-అప్పీలు చేస్తే బాగుంటుంది. ఈ చర్య అంతా కక్షగా జరిగింది."

వేరే సంగతి!

ఇంతకూ ఇదంతా శ్రీ వెంకటరామయ్య సభ్యత్వాన్ని పునరుద్ధరించడానికి మాత్రమే సంబంధించిన వ్యవహారమైతే అది వేరే సంగతిని చర్చకు సమాధానంలో అధ్యక్షుడు శ్రీ దామరాజు వెంకటరావు అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "పురపాలన నిర్వహణ విషయమై తీర్పులో కొన్ని సూత్రాలను జడ్జి చెప్పారు. సభ్యులకి నోటీసు పంపినే తీసుకోడానికి ఆయన నిరాకరిస్తే ఏమి చెయ్యాలి? ఆయన లేకపోతే ఆయన గుమాస్తాకు నోటీసు ఇస్తే ఏమవుతుంది? ఏవిధమైన బకాయిలుంటే సభ్యత్వానికి అనర్హత వస్తుంది అనే సమస్యలపై తీర్పులో కొన్ని నిర్వచనాలున్నవి. 16వ వార్డు ఎన్నిక సందర్భంలో లోగడ ఈ జడ్జి ఇచ్చిన తీర్పు హైకోర్టులో రద్దయింది. కనుక ఈ వ్యవహారాన్ని కూడా హైకోర్టుకు వెళ్ళి తేల్చుకోవాలి."

"అప్పీలు ఖర్చులను నేనూ కమీషనరూ భరిస్తే బాగుంటుందని శ్రీ వెంకటరామయ్య అన్నారు. వ్యవహారం పురపాలక సంఘానికి సంబంధించినది. ఈ ఖర్చును మేమే భరించాలని ప్రభుత్వం అంటే తిప్పకుండా భరిస్తాం."

ఆ తరువాత ఈ వ్యవహారంలో హైకోర్టుకు అప్పీలు చేయాలనే తీర్మానంపై వోటింగు జరుగగా అనుకూలంగా 19, వ్యతిరేకంగా ఆరు వోట్లు వచ్చినవి. శ్రీ వెంకటరామయ్యకు వోటు లెక్కించేటప్పుడు తీర్పు ఇవ్వబోయారు అధ్యక్షుడు. (16) యాదగిరి.

డెమాస్కస్‌కు సౌదీ రక్షణమంత్రి రాక

సిరియా రక్షణకు శరణార్థుల అసరా?

బీరూట్, అక్టోబరు 27: సౌదీ అరేబియా రక్షణమంత్రి ఎమిర్ షహీద్ డెమాస్కస్‌కు అనధికార పూర్వకంగా వచ్చారని అరబ్ వార్తా సంస్థ ప్రకటించింది.

గత సంవత్సరం ఈజిప్టుపై దురాక్రమణ జరిగిన సమయంలో సయిద్ రేవు రక్షణలో పాల్గొన్న ఈజిప్టు సైనికోద్యోగులు అరెబ్సా ప్రజలకు విధి పోరాటంలో శిక్షణ ఇస్తున్నారని సిరియా ఉత్తర మండల కమాండర్ ఓమర్ తామిర్ చెప్పారని కూడా ఈ వార్తా సంస్థ తెలిపింది. సిరియా రక్షణకు 20 వేల మంది పాలస్తీనా శరణార్థులు సిద్ధంగా ఉన్నారనీ తమ అనుచరులు ప్రతిఘటనోద్యమంలో పాల్గొంటారని అమెరికన్ ఫిలాసఫీయా మిజియాన్ తెలియజేశారనీ డెమాస్కస్‌లోని అధికారులు తెలిపారు. దేశరక్షణకు తమ సహాయం పూర్తిగా ఉంటుందని అరెబ్సాలో సమావేశమైన పత్రికా రచయితలు సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీకి తెలిపారు.

మధ్యవర్తిత్వాన్ని ఉపసంహరించుకోవలసిందన్న సిరియా కోరికకు సవూదీ రాజు పంపిన సమాధానాన్ని సిరియా మంత్రివర్గం నిన్నరాత్రి పరిశీలించింది. ఈ సమాధానం వివరాలను తెలిపేందుకు అధికారులు అంగీకరించలేదు. సిరియా, టర్కీ పరిహద్దు పరిశీలనకు సమితి సంఘాన్ని పంపాలని సమితిలో సిరియా ప్రతినిధి చేసిన ప్రకటనను సమర్థించవలసిందిగా సమితిలోని సౌదీ అరేబియా ప్రతినిధిని రాజుఆదేశించారన్న వార్తపై కూడా సిరియా అధికారులు వ్యాఖ్యానించలేదు.

మధ్యవర్తిత్వ ప్రతిపాదనను సవూదీ రాజు ఉపసంహరించుకోలేదనీ, అతే సిరియా కోరికను ఆయన పూర్తిగానిరాకరించలేదనీ సిరియా అధికారవర్గం ద్వారా తెలిసింది.

ఝుకోవ్‌కు రష్యా ప్రధాని పదవి

ఇటలీ కమ్యూనిస్టు పత్రిక వెల్లడి

రోం, అక్టోబరు 27: సోవియట్ ప్రధాని పదవి ఇచ్చేందుకే మార్షల్ ఝుకోవ్‌ను రక్షణమంత్రి పదవి నుండి తొలగించారని మాస్కోలో ప్రతి ఒక్కరూ విశ్వసిస్తున్నారని ఇటలీ కమ్యూనిస్టు పత్రిక 'ఉనిటా' మస్కోవిలేఖరి తెలియజేశారు. రష్యా సైనిక, రాజకీయ రంగాలలో ఉన్నతి గౌరవాన్ని పొందిన ఝుకోవ్‌ను తొలగించడం ఆయనకు ప్రభుత్వంతో రంబంధం లేకుండా చేయడానికికాదనీ, రెండున్నర సంవత్సరాలకు పైగా రక్షణశాఖను అత్యంత సామర్థ్యంతో నిర్వహించినందుకుగాను ఆయనకు ఉన్నతాధికారం ఇచ్చేందుకే ఈ తొలగింపు జరిగిందనీ మాస్కోలోని ప్రతివారూ భావిస్తున్నారని ఈ పత్రిక ప్రచురించింది.

ఆర్థిక చిక్కులు పరిష్కారం కాకపోతే వివాదాలు తప్పవని అశోక్ మెహతా భావం

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ప్రస్తుత ఆర్థిక చిక్కులకు సుస్పష్టమైన పరిష్కార మార్గాలు ఆలోచించకపోతే భారతీయ సమాజంలో తీవ్రమైన అంతర్వివాదాలు తప్పవని ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ అశోక్ మెహతా హెచ్చరించారు.

వచ్చే రెండుమూడు సంవత్సరాలలో అనేక ఆర్థిక చిక్కులు పొడసూపే ప్రమాదం గోచరిస్తున్నది. నీటికి పట్టగ్గాలు లేకపోతే, ప్రజలలోని సాంఘిక మైత్రిని పడలగొడతాయి. అలాంటి యిబ్బందులు అతిశయిస్తే, సామ్యవాద శిక్షులు వెనుకంజ వేస్తాయి కొట్టి జాతీయ అభివృద్ధి అవసరాలను త్రోసి పుచ్చుటమూ లేక, ప్రజలు ఎదుర్కొనబోతున్న యీ చిక్కులను పరిష్కరించేందుకు పూనుకోవటమా అనే అంశాన్ని పార్టీ యిప్పుడు నిర్ణయించాలి. అని శ్రీ మెహతా కోరారు.

పార్టీ కార్యవర్గం మూడురోజులు సమావేశాలు జరుపుతున్నది.

టర్కీకి అట్లాంటిక్ కూటమి అండ

వాషింగ్టన్, అక్టోబరు 27: టర్కీపై దండయాత్ర జరిగితే, అట్లాంటిక్ కూటమి రాజ్యాలు తప్పకుండా ఆదుకొంటాయి. అట్లాంటిక్ రాజ్య కూటమిని ఎదుర్కొని యుద్ధం చేయడం రష్యాకు అసాధ్యమైనపని. గెలిచే అవకాశం జాతిగా ఉండదు అని అట్లాంటిక్ కూటమి ప్రధాన కార్యదర్శి పాల్ హెన్రీస్పాక్ బెల్జియన్ గోష్ఠిలో చెప్పారు.

తనదేశాన్ని ఆనుకొన్న సిరియా సరిహద్దు [illegible] న్యాయమీకరణ మాచి టర్కీ [illegible] డి. అంటే కాని సిరియాపట (2) వరయాలనే ఉద్దేశ్యం ఇటలీ [illegible] వచ్చినవి. శ్రీ వెంకటరామయ్యకు వోటు లెక్కించేటప్పుడు తీర్పు [illegible] అధ్యక్షుడు. (16) యాదగిరి.

రాష్ట్రాల్లో చేనేత పరిశ్రమ అభివృద్ధి

కోటిరూపాయల ఖర్చుతో 73 పథకాలు

బొంబాయి, అక్టోబరు 27 : చేనేత పరిశ్రమ అభివృద్ధికి తలపెట్టిన వివిధ పథకాలను పరిశీలించే నిమిత్తం భారత ప్రభుత్వం నియమించిన పథకాల సంఘం, వివిధ రాష్ట్రాల్లోను మొత్తం 73 పథకాలను ఆమోదించవచ్చునని సిఫార్సు చేసింది. వీటి ఆచరణకు రు 1, 20, 57, 840 ఖర్చు అవుతుంది.

ఈ సంఘం గత సెప్టెంబరులో ఎనిమిది పార్టు సమావేశాలై మొత్తం 96 పథకాలను పరిశీలించింది.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి గత సెప్టెంబరులో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు 80, 29, 508 రూపాయల 67 నయా పైసలు, యీ సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు మొత్తం 1, 30, 28, 478 రూపాయల 84 నయా పైసలు నుంజూరైంది.

షెడ్యూలు కులాలకు లక్ష గృహాలు

రాష్ట్రాలచే రెండవ ప్రణాళికలో నిర్మాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 27: రెండవ ప్రణాళిక ఆఖరుకు వివిధ రాష్ట్రాలు, షెడ్యూలు కులాలవారికి దాదాపు లక్ష గృహాలను నిర్మిస్తాయని అధికారులు ప్రకటించారు.

ఇళ్ళు కట్టుకునేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వాలు, హరిజనులకు ఉచితంగా స్థలాలు యివ్వాలని హరిజన సంక్షేమానికి సంబంధించిన కేంద్ర సలహాసంఘం, యిటీవల సమావేశమై సూచించింది.

షెడ్యూలు కులాల గృహనిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండవ ప్రణాళికలో మొత్తం రు 55780 వేలను కేటాయించాయి. ఇందులో కేంద్రం రు 19030 వేలు, రాష్ట్రాలు రు 867 లక్షలు ఖర్చు పెడతాయి.

కేంద్ర ప్రభుత్వం తీయారుచేసిన పథకాలకు ఆయ్యే ఖర్చును కేంద్రమే పూర్తిగా భరిస్తుంది. రాష్ట్రాలు అనులు జరిపే పథకాల ఖర్చును ఆయారాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రము, చెరిసమానంగా భరిస్తాయి.

కార్మికుల కోరికలు ఏడాదిలో తీర్చాలి

లేకపోతే సమ్మెనని డాంగే హెచ్చరిక

బొంబాయి, అక్టోబర్ 27: పనివారు కోరుతున్న కోరికలను యీ సంవత్సరాంతంలోగా తీర్చకపోతే దేశవ్యాప్తంగా సమ్మె జరుగవచ్చునని భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, లోక్ సభలో కమ్యూనిస్టువర్గం నాయకుడు అయిన శ్రీ యస్. ఏ. డాంగే ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

దేశంలో నిరుద్యోగం ప్రబలుతున్నదనీ, వినకటికంటె ఆర్థిక బాధలుకూడా అధికం అయినాయనీ యన్త్రపరిశ్రమ కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ డాంగే తెలియజేశారు.

ప్రభుత్వం, తమ ఆర్థికవిధానాన్ని పునర్విమర్శించుకోవటం కార్మికులపట్ల తమవైఖరి మార్చుకోవటం అవసరం జరగాలనికూడా వీరు కోరారు.

పహబాద్ జిల్లాలో కలరా: 2 వేల మృతులు

అరా, అక్టోబరు 28: పహబాద్ జిల్లాలో ఈ సంవత్సరంలో ఇంతవరకు కలరావల్ల సుమారు 2 వేలమంది చనిపోయారని అధికారవర్గాలద్వారా తెలిసింది. ఈ సంవత్సరంలో 421 గ్రామాలలో ఈ వ్యాధి వ్యాపించినదనీ, 8 వేల 7 వందల 28 గురికి కలరా పోకిందనీ తెలుస్తున్నది.

ఈ వ్యాధినివారణకు సామాన్యంగా పనిచేసే ఆరోగ్యశాఖాధికారులు కాక, ముగ్గురు ప్రత్యేక కలరా వైద్యులు, 27 గురు సహాయాధికారులు పని చేస్తున్నారు. ఈ సందర్భంలో రెండు సంచారవైద్యాలయాలుకూడా ఏర్పాటు కాగా.

చార్టర్డు అకౌంటెంట్ల ప్రాంతీయ సంఘం

మదరాసు, అక్టోబరు 28: భారత చార్టర్డు అకౌంటెంట్ల మదరాసు ప్రాంతీయ మండలికి ఈ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నికయ్యారు: అధ్యక్షురాలు: శ్రీమతి ఆర్. శివబోగం, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎ. ఎన్. రాజగోపాల్, కార్యదర్శి: శ్రీ సీరిత్యాగరాజు కోశాధికారి: శ్రీ యల్. రంగమణి.

చిత్తూరు జిల్లాలో కాంగ్రెసు ఎన్నికలు

చిత్తూరు, అక్టోబరు 26 : జిల్లాలో కాంగ్రెసు సంఘాల ఎన్నికల నిర్వహణకు శ్రీయుతులు కె. గంగారామరెడ్డి, టి. యస్. రామచంద్రన్, కే. అదికేశవులునాయుడు, గారను ప్రదేశ్ కాంగ్రెసుకు సూచిస్తూ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. శ్రీ బలరామరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఆధునిక పద్ధతులలో చేతిపనుల అభివృద్ధి

శిక్షణ, పరిశోధనలకు 18 కేంద్రాల ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 27 : ఆధునిక పద్ధతులలో తగు శిక్షణ పరిశోధనలను ఏర్పాటు చేయటం ద్వారా చేతిపనులను అభివృద్ధి పరచే ఉద్దేశ్యంతో భారత చేతిపనుల మండలి 18 కేంద్రాలను నెలకొల్పింది. భారత సంప్రదాయానికి అనుగుణంగానే వీటిని అభివృద్ధి పరచటం జరుగుతుంది.

వచ్చే మార్చిలోగా యింకా 6 కేంద్రాలను ప్రారంభిస్తారు. ఇప్పుడు పనిచేస్తున్న 18 కేంద్రాలలో 6 శిక్షణకు, 3 శిక్షణ. ఉత్పత్తికి, 7 పరిశోధన, ప్రయోగాలు జరపటానికి 2 కేవలం ఉత్పత్తికి ఏర్పాటయ్యాయి.

వివిధ ప్రాంతాల్లోనూ ప్రత్యేకతగడించుకొన్న ఆయా చేతిపనుల అవసరాలకు తగినట్లుగా యీ కేంద్రాలను ఎన్నుకోవటం జరిగింది.

రెండవ ప్రణాళికలో చేతిపనుల అభివృద్ధికి ప్రభుత్వం, రు. 9 కోట్లను కేటాయించింది.

ప్రస్తుతం చేతిపనులను అవలంబించిన వారికి పునరావాస సౌకర్యాలు కల్పించటంతో పాటు, రెండవ ప్రణాళికలో వివిధరకాల చేతిపనులలో నిపుణులైన వారికి 30 వేల మందిదాకా ఉద్యోగాలు లభిస్తాయి.

వచ్చే మార్చిలోపల చేతిపనులకు సంబంధించిన వివిధ పథకాలక్రింద కోటి రూపాయలదాకా ఖర్చుపెట్టటం జరుగుతుందని భావిస్తున్నారు. ఇందులో రు. 66 లక్షలను రాష్ట్రాలకు చేతిపనుల మండలికి విరాళాలుగాను, రు. 84 లక్షలను తీర్పుకాలిక ఋణాలుగాను యిస్తారు.

ఆంధ్ర పరిశ్రమల అభివృద్ధి మార్గం

సలహాసంఘం ఏర్పాటు చెయ్యాలని నిర్ణయం

హైదరాబాదు, అక్టోబరు 27: ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సలహా లిచ్చి తోడ్పడేందుకు, ఒక సలహాసంఘాన్ని యేర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సలహాసంఘంలో పారిశ్రామికులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులు-సభ్యులుగా ఉంటారు.

ఈమధ్య పార్లమెంటు సభ్యులు రాష్ట్రంలో 25 పరిశ్రమలను సందర్శించి, అవి ఎట్లా పనిచేస్తున్నదీ తెలుసుకొనివచ్చి, ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించారు. వీరితో మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధి మార్గాలు సూచించేందుకు సలహాసంఘాన్ని ప్రభుత్వం నియమించదలచిందని ముఖ్యమంత్రి చెప్పారట.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఎలా పనిచేస్తున్నది, వాటి సమస్యలేమిటీ స్వయంగా చూచి, వాటి అభివృద్ధి మార్గాలు సూచించేందుకని, పరిశ్రమలను సందర్శించి రావాలని, పార్లమెంటులోని ఆంధ్రప్రదేశ్ సభ్యులు క్రిందటి సెల నిర్ణయించుకొన్నారు. ఆ నిర్ణయం ప్రకారం 25 పరిశ్రమలను సందర్శించారు. ఇవాళ ముఖ్యమంత్రిని సందర్శించి నివేదిక సమర్పించారు.

ఈ పార్లమెంటు సభ్యులకు సమావేశకర్త (కన్వీనరు) శ్రీ హెచ్. వి. హాండే. ఈయన ఇవాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం నియమించబోయేసలహాసంఘం, ఒకఉపసంఘాన్ని నియమించవచ్చునీ, యీఉపసంఘం, రాష్ట్రంలో మూతపడినకొన్ని పరిశ్రమల విషయం పరిశీలిస్తుందనీ, ముఖ్యమంత్రి తమతో చెప్పినట్లు తెలియచేశారు. ప్రభుత్వ పరిశ్రమలశాఖకు, పరిశ్రమలకు, అనుసంధానంగాఉండే వ్యవస్థనొకదానిని యేర్పాటుచేయాలని ప్రభుత్వం అనుకొంటున్నట్లుకూడా ముఖ్యమంత్రి చెప్పారట.

ఈపార్లమెంటు సభ్యులు, ముఖ్యమంత్రికిచ్చిన నివేదికలో, రాష్ట్రంలో కొన్ని పరిశ్ర

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

ప్రథమ, మధ్యమ, ఉత్తమ ఫలితాలు

హైదరాబాదు, అక్టోబరు 24 : హైదరాబాదు హిందీ ప్రచారసభ ఆధ్వర్యాన 1957 సెప్టెంబరులో జరిగిన ప్రథమ పరీక్షలలో ఈ క్రింది విద్యార్థులు కృతార్థులైనారు.

ఉత్తమంగా నెగ్గినవారు

	సంఖ్య	పేరు	కేంద్రం	మార్కులు	శ్రేణి
(1)	1980	శ్రీ ఎమ్. ఆర్. పిడికీ	బోరంగాబాదు	85	I
(2)	2038	శ్రీ ఎమ్. ఎ. పటేల్	పర్భాని	82	II
(3)	863	శ్రీ కె. శంకరయ్య	అల్లాదుర్గం	80	III

ప్రథమశ్రేణి : 2 7 8 16 24 28 34 35 46 58 61 68 64 69 77 80 92 147 152 162 167 175 199 211 343 344 345 361 362 368 371 480 499 674 681 687 703 710 758 835 841 842 980 996 1002 1036 1038 1053 1070 1226 1251 1255 1267 1272 1286 1467 1481 1492 1588 1594 1624 1627 1645 1652 71 74 75 79 82 98 1714 82 71 72 75 82 1858 60 61 62 64 71 81 88 1905 09 19 20 22 24 30 36 44 62 [illegible] 76 79 81 85 2002 06 15 19 [illegible] 39 41 48 48 49 50 51 58 [illegible] 2103 32 67 2278 74 75 76 [illegible] 84 85 88 98 2321.

ద్వితీయశ్రేణి : 8 6 9 18 15 18 [illegible] 31 36 37 42 45 47 48 52 [illegible] 62 66 70 78 79 81 82 98 [illegible] 37 38 40 45 46 53 54 60 [illegible] 64 65 66 68 69 70 71 74 [illegible] 78 79 80 82 84 86 88 98 [illegible] 03 04 08 09 10 13 16 21 [illegible] 304 30 49 50 58 టు 56 [illegible] 79 86 430 32 47 50 54 [illegible] 94 509 12 27 28 34 36 [illegible] 32 39 39 40 50 56 58 [illegible] 88 86 98 99 704 05 టు [illegible] 14 15 16 19 టు 28 26 [illegible] 34 36 37 39 44 49 62 [illegible] 98 809 18 15 48 47 [illegible] 32 64 65 72 76 77 [illegible] 93 95 1008 05 07 09 [illegible] 35 37 58 58 60 [illegible] 42 48 60 68 90 [illegible] 54 56 60 61 63 65 [illegible] 77 99 80 89 85 88 [illegible] 07 11 13 18 21 33 [illegible] 81 85 89 40 41 43 [illegible] 49 65 66 68 79 82 [illegible] 1704 07 22 28 40 43 [illegible] 97 99 1604 14 15 [illegible] 49 58 టు 56 60 [illegible] 85 87 92 95 [illegible] 61 65 78 74 76 [illegible] 54 55 58 91 93 [illegible] 59 55 57 70 82 [illegible] టు 1900 08 10 12 [illegible] 26 35 37 38 40 41 [illegible] 57 59 65 66 69 71 [illegible] 17 20 21 26 32 42 [illegible] 65 66 69 72 75 81 [illegible] 3102 06 07 12 26 [illegible] 73 88 92 3201 13 [illegible] 56 69 70 71 81 82 [illegible] 3300 20 26 29.

తృతీయశ్రేణి : 10 14 17 20 22 [illegible] 33 39 40 44 49 50 54 [illegible] 76 86 90 96 97 100 [illegible] 11 13 14 16 18 19 20 [illegible] 31 34 35 38 41 43 44 [illegible] 55 58 91 88 95 87 89 [illegible] 97 201 05 06 07 14 [illegible] టు 28 30 31 38 [illegible] 49 50 56 58 63 64 [illegible] 98 99 300 06 08 12 [illegible] 86 87 40 42 46 47 [illegible] 70 72 80 81 84 87 [illegible] 98 99 400 02 04 06 [illegible] 18 20 21 24 [illegible] 34 36 38 39 43 [illegible] 452 456 457 [illegible] 465 466 478 [illegible] 495 496 501 502 503 [illegible] 524 525 529 535 537 [illegible] 548 546 547 554 555 [illegible] 568 572 608 606 608 [illegible] 616 618 619 620 628 [illegible] 681 684 685 687 641 [illegible] 651 658 654 655 657 [illegible] 672 650 685 689 691 [illegible] 697 700 701 702 717 [illegible] 729 730 733 738 742 [illegible] 756 757 774 776 [illegible] 784 786 789 790 [illegible] 811 817 818 820 [illegible] 853 854 860 [illegible] 880 882 883 886 [illegible] 901 903 905 908 [illegible] 917 926 930 933 [illegible] 940 944 945 946 [illegible] 959 966 970 971 [illegible] 983 984 988 990 992 [illegible] 1004 1011 1016 1019 [illegible] 1081 1083 1088 1089 [illegible] 1049 1051 1055 1056 1057 [illegible] 1068 1064 1071 1077 1087 [illegible] 1093 1094 1095 1097 1100 [illegible] 1104 1105 1107 1110 1120 [illegible] 1133 1135 1136 1140 [illegible] 1147 1150 1152 1158 1157 [illegible] 1159 1162 1169 1192 1200 [illegible] 1206 1207 1217 1220 1221 [illegible] 1231 1238 1239 1240 1241 [illegible] 1247 1250 1257 1279 [illegible] 1271 1283 1284 [illegible] 1298 1294 1295 [illegible] 1301 1302

1304 06 09 14 18 20 32 33 36 37 38 42 44 45 47 48 49 54 56 59 62 63 64 65 66 67 72 76 78 89 98 96 98 99 1400 01 06 07 09 11 25 27 28 40 43 53 55 58 70 71 79 80 89 9496 97 98 1500 1501 0805 081 0 20 30 31 35 36 39 64 65 69 70 71 75 85 86 89 90 92 96 98 1608 07 08 09 11 18 18 26 28 43 47 50 51 59 61 65 69 76 86 88 89 90 91 94 1701 02 04 06 08 09 11 12 27 29 34 37 38 44 46 47 50 68 70 80 86 87 89 90 92 96 97 98 99 1800 08 07 15 20 24 26 27 28 29 30 33 36 37 39 33 40 44 1820 51 52 54 59 68 69 74 76 77 84 90 92 95 1905 07 11 15 17 23 25 29 33 42 45 47 48 49 50 51 60 63 67 78 75 82 86 87 89 92 2000 05 07 16 27 29 44 52 57 59 60 63 67 68 70 71 73 74 79 85 88 90 92 93 95 97 2100 05 19 22 25 30 33 36 37 41 44 45 46 47 48 61 68 70 71 74 75 76 77 84 85 91 2211 12 14 18 20 22 27 28 32 33 34 38 53 59 60 64 72 86 87 95 97 99 2825 28.

ఈ క్రింది కేంద్రాల పరీక్షా ఫలితాలు పరిశీలనలో ఉన్నవి.

(1) రంగంపేట. (2) వరంగల్లు (3) వేములవాడ (4) గంగావతి (5) గోర్బ (6) యాదగిరి.

మధ్యమ

ఉత్తమంగా నెగ్గినవారు

	సంఖ్య	పేరు	కేంద్రం	మార్కులు	శ్రేణి
(1)	1512	శ్రీ సుధమ కవ శేకర్	బోరంగాబాదు	187	I
(2)	1506	శ్రీ మధుకర్ దంతాలే	బోరంగాబాదు	185	II
(3)	1599	శ్రీ జవీదాస్ సావోజీ	పర్లీ వైజ్ నాథ్	184	III

ప్రథమశ్రేణి : 16 91 121 188 284 284 544 619 702 979 982 1014 15 1151 1352 68 88 1462 65 69 73 85 1604 06 12 21 52 99 1600 13 28 30 59 76 81.

ద్వితీయశ్రేణి : 11 12 13 20 21 23 25 52 67 71 73 74 77 87 90 92 94 95 100 104 114 116 122 126 127 132 134 136 137 142 143 151 152 157 169 171 178 181 189 194 195 198 200 202 209 212 221 222 225 229 230 231 233 241 254 279 282 287 297 304 313 327 329 333 357 360 365 372 374 392 462 526 529 546 562 582 583 584 585 586 587 589 591 592 593 594 609 610 613 617 618 620 621 622 623 636 640 641 647 651 655 664 666 668 670 673 675 677 681 685 693 699 700 704 712 715 724 751 753 755 757 760 [illegible] 773 776 778 780 784 786 787 788 791 793 802 805 878 924 925 927 930 936 941 946 980 981 983 1009 1016 1018 1020 1030 1054 1149 1150 1153 1155 1179 1195 1204 1223 1225 1226 1247 1271 1293 1297 1300 1306 1307 1311 1312 1327 1328 1332 1333 1354 1357 1362 1369 1374 1391 1394 1395 1403 1410 1419 1428 1465 1445 1446 1451 1461 1463 1464 1466 1468 1470 1471 1472 1474 1476 1477 1478 1479 1480 1492 1494 1508 1518 1520 1524 1525 1529 1534 1535 1539 1540 1543 1548 1549 1550 1560 1561 1565 1566 1575 1579 1580 1582 1586 1588 1589 1595 1601 1602 1607 1608 1616 1638 1644 1646 1647 1648 1651 1658 1661 1662 1665 1682 1683 1685 1687 1688 1690 2695 1696 1697 1703 1707 1708 1709 1716 1729 1734 1755 1757 1760 1765 1767 1787 1788.

తృతీయశ్రేణి : 1 2 3 9 14 15 17 18 19 28 34 38 41 47 48 49 50 55 57 58 59 60 63 64 65 70 75 78 80 81 82 84 85 88 89 93 97 99 102 112 118 119 123 124 125 128 129 130 131 135 139 141 144 146 147 153 154 155 159 162 166 167 170 172 173 174 175 176 180 185 186 187 191 193 196 197 199 203 204 205 206 208 215 216 218 219 220 223 224 226 227 228 235 237 238 239 240 250 253 261 264 266 271 274 281 283 285 290 293 294 298 301 302 303 305 306 308 309 310 311 318 319 322 325 326 328 330 331 342 343 344 346 348 352 356 364 366 377 379 382 384 394 406 412 415 439 448 449 454 455 457 458 460 463 464 465 466 467 468 469 474 484 486 489 490 492 493 515 516 523 539 541 542 545 550 552 553 557 559 565 566 570 579 580 581 588 590 595 598 599 611 612 615 624 628 629 630 635 637 638 639 642 643 645 648 649 656 657 659 660 661 662 668 665 667 669 671 672 674 676 678 679 680 683 684 686 687 688 689 690 691 692 694 695 697 698 701 703 705 706 710 711 713 716 717 726 727 729 731 732 733 734 735 736 742 744 745 746 747 748 749 758 761 766 768 769 770 771 772 774 775 777 779 785 789 792 795 797 799 800 801 803 804 806 807 808 810 811 812 818 828 827 828 837 838 839 841 845 848 856 857 858 859 861 866 869 870 873 874 876 879 882 892 896 897 898 899 900 901 903 906 907 908 909 921 922 926 928 929 931 932 934 937 938 940 945 948 960 961 963 966 968 969 978 978 987 996 997 998 999 1000 1 06 10 1 13 17 19 21 22 24 25 28 29 31 32 36 1 41 43 44 48 53 60 1 64 66 67 69 70 72 1 80 82 84 1 86 88 89 90 93 94 1101 3 5 7 8 9 17 18 21 22 25 27 31 40 1 48 54 58 59 60 62 67 68 70 71 77 80 81 88 89 91 92 94 96 1203 5 7 11 14 18 19 21 24 29 31 32 35 36 40 43 58 59 61 62 67 68 72 73 78 88 92 98 99 1302 3 5 9 15 16 18 19 22 29 30 34 35 42 48 45 53 66 67 70 71 75 76 78 79 80 82 85 1 88 92 96 1 99 1403 4 7 8 9 11 1 18 20 1 27 29 30 31 33 36 37 39 41 1 44 49 59 60 67 75 84 88 90 91 95 96 97 1500 2 5 7 9 11 13 1 17 19 22 26 28 30 31 33 36 41 42 44 45 54 1 59 63 67 78 78 81 85 87 91 92 1606 10 12 15 1617 1 24 26 27 29 31 1 37 39 40 49 50 52 1 57 68 64 67 1 75 77 78 79 80 84 86 89 91 1706 10 1 14 17 19 21 24 25 27 31 32 33 35 1 40 44 45 46 50 52 58 54 59 61 64 68 70 72 74 75 77 80 81 83 84 86 92 93 1810 1 18.

ఈ క్రింది కేంద్రాల పరీక్షా ఫలితాలు పరిశీలనలో ఉన్నవి.

(1) రంగంపేట (2) వరంగల్లు (3) వేములవాడ (4) గంగావతి (5) గోర్బ (6) యాదగిరి.

ఉత్తమ

ఉత్తమంగా నెగ్గినవారు

	సంఖ్య	పేరు	కేంద్రం	మార్కులు	శ్రేణి
(1)	794	కుమారి పి. ఎమ్. సుశీల	వరంగల్ తిపలి	150	I
(2)	189	శ్రీ వర్మదాపర్ షాద్ వర్మ	సికిందరాబాదు	137	II
(3)	39	శ్రీ రాజ్ బహదూర్	హైదరాబాదు	135	III
(4)	1085	శ్రీరామ్‌నివాస్ రామచంద్రపాదా-చీటాపురం		135	III

ప్రథమశ్రేణి : 39 145 189 196 303 593 794 1085 1226 1297 1359.

ద్వితీయశ్రేణి : 4 5 8 17 24 31 35 37 61 73 85 89 92 102 107 114 116 118 122 123 124 140 141 143 147 157 158 160 162 164 173 174 183 197 198 200 210 212 215 216 234 235 238 242 243 246 272 288 290 291 293 302 304 314 325 332 333 336 342 343 344 355 357 367 375 379 380 382 398 400 412 417 437 441 467 470 489 491 494 495 496 498 515 520 521 525 534 536 537 538 541 542 545 553 554 555 560 563 564 569 689 595 597 603 604 607 608 612 619 629 630 633 634 635 636 637 643 645 646 653 663 665 670 691 697 714 715 727 731 742 753 756 761 762 792 793 797 825 827 880 831 833 845 889 959 966 976 989 1002 19 30 35 59 90 94 96 1104 06 09 40 81 85 87 91 92 93 1205 09 24 27 39 40 43 48 56 58 61 64 65 80 87 90 1323 33 34 40 55 57 63 64 69 72 76 79 80 83 84 85 86 90 91 94 1451 98 1502 19 20.

తృతీయశ్రేణి

1 18 21 22 27 30 33 34 43 44 45 46 50 51 52 54 57 59 60 62 66 67 69 71 72 83 84 86 91 95 96 97 113 115 117 120 121 125 126 127 134 135 136 137 138 139 142 146 148 152 155 159 168 170 171 172 175 179 180 182 184 186 187 191 195 201 206 214 217 220 221 223 227 229 230 231 232 233 240 246 248 249 250 252 257 258 260 261 263 264 267 271 273 276 277 278 287 289 292 295 298 299 301 305 306 307 308 309 310 315 316 317 326 327 328 330 334 335 345 348 349 350 351 352 354 356 359 360 361 366 368 369 370 371 374 376 378 381 383 384 387 390 392 393 395 396 397 401 402 407 408 409 410 411 413 415 416 419 420 422 423 424 436 440 442 444 445 451 455 456 457 461 465 466 468 469 472 473 476 477 478 480 టు 488 490 492 493 497 502 504 505 507 టు 511 514 517 518 519 522 523 526 527 529 530 531 544 546 టు 552 557 558 559 561 562 565 572 573 574 580 581 582 584 టు 588 591 592 594 600 610 614 615 617 621 622 631 632 638 639 641 642 644 649 652 659 660 661 662 664 666 667 668 669 672 679 680 681 682 684 686 693 694 695 698 699 700 702 704 708 710 718 720 721 722 724 725 728 729 730 732 టు 736 738 739 741 754 755 757 759 763 764 795 796 801 803 804 805 806 808 809 813 816 818 819 824 828 829 837 840 841 847 టు 851 854 858 860 863 864 865 866 868 873 875 879 883 885 886 893 896 897 899 902 907 914 915 916 921 927-ఎ 928 929 930టు934 936 937 938 941 943 944 945 946 950 955 956 957 958 960 961 965 967 968 970 974 975 977 980 984 టు 988 990 992 టు 998 1000 1 3 4 6 8 9 10 11 13 16 18 20 22 23 24 25 28 29 32 33 38 44 54 58 62 87 88 89 91 92 1113 15 16 21 22 26 34 36 41 53 70 71 76 78 82 88 89 90 97 1200 03 12 13 14 25 28 32 35 36 41 44 46 47 49 50 60 75 78 84 86 88 89 91 92 93 94 95 96 98 99 1300 01 05 06 07 08 09 13 15 18 21 22 24 27 29 30 31 32 38 39 41 45 46 52 53 56 65 66 73 74 79 82 87 88 89 92 95 97 1400 1401 02 03 05 06 07 08 10 11 12 14 15 16 21 23 24 29 32 33 34 35 36 37 38 40 42 44 46 47 50 52 59 60 74 75 76 81 85 89 93 94 97 1500 03 04 05 10 12 15 16 18.

ఈ క్రింది కేంద్రాల ఫలితాలు పరిశీలనలో ఉన్నవి:

(1) రంగంపేట (2) వరంగల్లు (3) వేములవాడ (4) గంగావతి (5) గోర్బ (6) యాదగిరి.

యువకులకు పని ఉండే చోట్లు గ్రామాలు మాత్రమే

భారత యువజన కాంగ్రెస్‌కు నెహ్రూ సలహా

లక్నో, అక్టోబరు 27 : భారతదేశం బ్రతుకంతా గ్రామాలలో వుంది. ఈ గ్రామాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం అభివృద్ధి చెందినట్లు; కాబట్టి యువజనులు గ్రామాలకు విస్తరించి, పనిచెయ్యవలసివుంటుంది"అని ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ నేడు అఖిలభారత యువజన కాంగ్రెస్ ద్వితీయ మహాసభను, ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

ఈ సభలో, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్, భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కూడా మాట్లాడారు. డా॥ రాధాకృష్ణ ఈలా అన్నారు: ఈరోజున భారతదేశానికి కావలసినవి (1) క్రమశిక్షణ (2) వినయం (3) ఆత్మసంయమనం. దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందించడానికి, ఈమూడింటితోపాటు శ్రద్ధతో కూడిన పరాయణభావం గూడా అవసరం అని ఆయన చెప్పారు.

ఈసభకు దేశంలో పలుమూలల నుంచి ప్రతినిధులేగాక, విదేశాలనుంచి పరిశీలకులు గూడా వచ్చారు. వీరంతా కలిసి, మొత్తం రెండువేల పై దాకా వచ్చారు. వీరికి, సభ ప్రారంభమైన ప్రధాన మంత్రికి, ఉపరాష్ట్రపతికి, కాంగ్రెస్ అధ్యక్షునికి, ఆహ్వాన సంఘం తాలూకు పలువో సంఘం అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్తాస్వాగతం ఇచ్చారు. సభ జరుగుతూవుండగా, కొంత గల్లంతు జరిగినందువల్ల, కొన్ని వ్యాయామ కార్యక్రమాలను, ఉపన్యాస కార్యక్రమాలను సంక్షేపించుకోవలసి వచ్చింది.

క్రమశిక్షణ అవసరం

ఈసభను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ ఈలా ఉపన్యసించారు: దేశంలో యువజనులు క్రమశిక్షణ నేర్చుకోవాలి. కృషియందు గౌరవాన్ని అభివృద్ధి చెందించుకోవాలి. దేశం భవిష్యత్తును తేల్చవలసిన బాధ్యత అంతా ఇక యువజనులమీద పడుతుంది. మాతరం వాళ్లం అంతా ముసలివాళ్ళం అయిపోతున్నాము. మూర్ఖాయాలు పళ్ళిమదిశాభిముఖులు అయిపోయినాయి. రేతీ తత్వం వల్లగాని, అలసభావం వల్లగాని, దేశం బాగుపడదు. త్యాగాలు చెయ్యగల్గినప్పుడే, మనం స్వాతంత్ర్యాన్ని నిల్పుకో గల్గుతాము. ఈదేశం మీది. ఇంతకంటె పెద్ద బహుమానాన్ని దీన్ని నేను మీకు ఇవ్వలేను. ఈదేశాన్ని మీరు నడిపించవలసి వుంటుంది. ముందు మిమ్మల్ని మీరు సరిగ్గా నడిపించుకో గల్గినప్పుడే, దేశాన్ని నడిపించ గలుగుతారు. అంతే. క్రమశిక్షణ లేకపోతే, దేశాన్ని, మీరు నడిపించడం కష్టం అయిపోతుంది. పట్టి తీర్మానాలు అప్పిచేసినంత మాత్రంచేత పని జరగదు. పూరికే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తీర్మానాలు చేస్తే సరిపోదు. దేశాన్ని, ప్రపంచాన్ని, సరిగ్గా అర్థంచేసుకొని, క్రమశిక్షణతో, వ్యవహరిస్తేనే పనులు జరుగుతాయి.

భారతదేశం చరిత్ర; సంస్కృతి

"భారతదేశ చరిత్ర దీర్ఘమైన చరిత్ర. భారతదేశం సంప్రదాయ సంస్కృతులు ఉజ్వలమైనటువంటివి. అయితే అందులో కొన్ని లోపాలు గూడా వున్నాయి. ఈ లోపాలలో ముఖ్యమైనది, అసైక్యత; ఇది లేకనే. మనం పూర్వం దెబ్బతిని పోయినట్లు చరిత్ర చెబుతోంది. అందుచేతనే నేను యువకులను, ముందుదేశాన్ని అర్థంచేసుకోండి, అని కోరుతున్నాను. అప్పుడు ఈ దేశాన్ని, సంఘీభవం చేసి, ఏకసూత్రంగా బంధిస్తున్న శక్తి ఏమిటో అర్థం అవుతుంది.

విదేశాలలో భారతప్రశస్తి

"భారతదేశం ప్రశస్తి ఎటువంటిదో, చూడాలంటే, ముందు, యువజనులు, ఒక సారి, విదేశాలకు వెళ్ళి చూచి రావాలి. మన ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కంబోడియా, చైనా మొదలైన దేశాలను చూచి వచ్చారు. నేను జపాను వెళ్ళి వచ్చాను. ఆ దేశాలలో మేము పురా భారతప్రాభవాన్ని చూడగల్గాము. భారతదేశం తత్వం, సంస్కృతి, భాష, ఆ దేశాలలో అల్లుకొనిపోయి వున్నాయి. భారతదేశంలో యథార్థమైన బలం అదే. పూర్వపు రోజుల్లో భారతీయులు,తమ జీవితాలుఏమైపోతాయో గూడా చూచుకోకుండా, విదేశాలకు వెడుతూవుండేవారు. అయితే వారు రాజ్యకాంక్షతో విజిగీషువులై, ఎప్పుడూ పోలేదు. ప్రేమతో, ఆ దేశాల ప్రజలను జయించడానికి వెళ్లారు.

ప్రపంచం మారిపోతోంది

"అయితే ఇప్పుడు ప్రపంచం చాలా మారిపోతోంది. సాంకేతిక విజ్ఞానమూ పదార్థ విజ్ఞానమూ, పెరిగి, ఈ మార్పును తెస్తున్నాయి. అయితే, వీటి వల్ల ప్రపంచ సమస్యలు పరిష్కారంకావు. మనుష్యునిలో సహనము, నీతి పెరక్కపోతే, ఈ విజ్ఞానం అంతా, ప్రపంచం నెత్తిణుస్తుంది. ఈ పరిస్థితులలో మనం మనం ముఖ్యంగా ఆలోచించుకోవలసింది ఒక్కటే వుంది. మనకు శాంతి కావాలి; అభివృద్ధి కావాలి. ఈ రెంటిని ఒనగూర్చుకుంటూ, మనం మనగలగాలి; ఇది ఎట్లా సాధ్యం అవుతుందో, మనం ఆలోచించుకోవాలి.

మహాత్మాగాంధీ చూపించినదారి

"మనకు మహాత్మాగాంధీ ఒక దారిని చూపించారు. ఆయన శాంతినిగూర్చి, అహింసనుగూర్చి, సహనాన్నిగూర్చి, అనుక్రోశాన్నిగూర్చి మనకుబోధించారు అయితే ఈసిద్ధాంతాలను మనం అంతిగా వంట పట్టించుకున్నామా అంటే, అది కన్పించదు. నిజంగా మనం వాటిని వంట పట్టించుకునే వుంటే, దేశం ఎంతో ముందుకు పోయి వుండేది. ప్రపంచంలో కృత్రిమ ఉపగ్రహాలు అవి సృష్టి అవుతున్నాయి. ముందు ముందు ఇంకా ఇటువంటివే ఎన్నో కొత్తలు పుట్టుకువస్తాయి. అయితే మనలో మాత్రం, పాత ఆలోచనలు, నమ్మకాలు వదిలేదు. వాటిని వదిలించుకొని, గాంధీజీ చెప్పిన పాఠాలను మనం వంట పట్టించుకోవాలి. ప్రపంచంలో సాగుతున్న సాంకేతికమైన అభివృద్ధిని, మహాత్మాగాంధీ చెప్పినట్లు, నైతికదృష్టితో సమీక్షిస్తూ వుండాలి. అందుచేతనే ఇప్పుడు మనం అంతర్జాతీయరంగంలో, ఆ సూత్రాలకు అనుగుణంగా, పంచశీలను అనుసరిస్తున్నాము. యుద్ధం మనకు వచ్చేవిషయం కాదు. అది ద్వేషాన్ని సృష్టి చేస్తుంది.

భారత విదేశాంగవిధానం: దాని అర్థం

"భారతీయ యువజనం, ఈ విదేశాంగవిధానాన్ని బాగా అర్థం చేసుకోవాలి. పంచశీలవల్ల, ప్రపంచంలో ఎన్నో రాజ్యాలలో, మనకు సమానాసం కుదిరింది. మనం ప్రతి ఒక్కరిలోను నుంచి నేమూచి, చెమును వదిలి పెడుతున్నాము. జపానులో నేను, ఇదే పద్ధతిని అనుసరించాను. వారు సాధించిన గొప్పపనులను గుర్తించి, మెచ్చుకున్నాను. వారికి మనకూ, పడేదీ ఎక్కడో, పడంది ఎక్కడో, తెలుసుకున్నాను. అయితే, పడిన విషయాలను గురించే, వారితో మాట్లాడాను. నిజానికి దేశ పరిపాలనం అన్నది లౌకిక పని కాదు. అది చాలాజటిలమైనవిషయం. ఇందులో తప్పులు చెయ్యడం అంటూగూడా వుంటుంది. మన శక్తి వాటిని, దిద్దుకోవడంమీద ఆధారపడి వుంటుంది.

దేశాన్ని గురించి

ఇప్పుడు దేశంలో బ్రహ్మాండమైన నిర్మాణకృషి సాగుతోంది. జనపద ప్రాంతాలలో రైతులు నివసిస్తున్నారు. వారిని పైకి తీసుకురావడం, మన అందరిమీద వుంది. అందుకోసం మీరంతా సమాజసేవకా కార్యక్రమాలను బలపరచవలసి వుంది. ఇవి అన్నీ బాగా నిర్వహిస్తే తేనేగాని దేశం, బాగుపడదు. ఇంతపనిజరగవలసివుండగా, పనికిమాలిన కీచులాటలతో, కాలాన్ని, శక్తిని, వ్యర్థం చేసుకోవడం తగినపని కాదు. భాషను గురించి తగాదా, రాష్ట్రాలను గురించి తగాదా, కులాలను గురించి తగాదా,-ఇవి అన్నీ సంకుచితమైన బుద్ధులు. వీటివల్ల దేశం బలహీనమై పోతోంది. ఇటువంటి బలహీనతలు దరికి చేరకుండా, యువజనులు చూచుకుంటూ వుండాలి. ఇటువంటి బలహీనతలకు లోనైన వారిని, ప్రేమచేత, జయించుకు రావాలి. పనికిమాలిన ఈ తగాదాలవల్ల, క్రమశిక్షణ లేకపోవడంవల్ల దేశం నాశనమై పోతుంది. దేశం స్వాతంత్ర్యం ఆపదలలో చిక్కుకుంటుంది."

రాష్ట్రంలో కలరా, మశూచి: 60మంది మృతి

హైదరాబాదు, అక్టోబరు 26: ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబరు 12వ తేదీతో అంతమైన వారంలో 66 గురికి కలరా తగిలి, అందులో 34 గురు మరణించారు. ఆ వారంలో 120 మందికి మశూచి సోకింది. 27 గురు మరణించారు.

చెట్టుకు రు 3 చొప్పున నీరా అనుమతులు

ప్రభుత్వ ప్రస్తుత ఆలోచన

గుంటూరు, అక్టోబరు 23 : చెట్టుకు మూడు రూపాయలు వసూలు చేసి విరివిగా నీరా అనుమతులు మంజూరు చేసే విషయం ఆలోచనలో వున్నదని మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి విన్న గీతపని వారల రాయబారవర్గం సమర్పించిన వినతిపత్రానికి సమాధానం చెప్పారు.

ఆ మూడు రూపాయలు, చెట్టు స్వంతదారుకు కొంత, చెల్లించవలసి వున్నందున అది చాలా భారంగా వుంటుందని అందువలన ఉచితంగానే అనుమతులివ్వాలని సభ్యులు సూచించారు.

ఆ విషయం ఇక ఆలోచించగలమని మంత్రి సమాధానమిచ్చారు. అరిశ్రభారతి సభ్యులుగా ప్రస్తుతం అవేది జాంగుంట వెంకటేశ్వర్లు, [illegible] జగాచంద్రరావు, [illegible] రామయ్య, గాదె [illegible] రేకా వాగేశ్వరరావు, పాల్గొన్నారు.

తీపికల్లు గీతకు విరివిగా అనుమతులివ్వాలని, బెల్లం సంఘాలను నీరా సంఘాలుగా మార్చాలనీ, వాటి తనిఖీకి సబ్ ఇన్‌స్పెక్టరు లేదా ఆపైహోదాగల ఉద్యోగికి మాత్రమే అధికారమివ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రమ అభియోగాలను వుపసంహరించుకోవాలని కోరారు. మంజూరైన బంజరు భూములు గీతపని వారలకు స్వాధీనం కానివ్వకుండా కొందరు చేస్తున్న ప్రయత్నాలను సాగనివ్వరాదని సూచించారు. ఏడాదికి ఒక్కొక్కరి నీరా అనుమతులివ్వాలని, [illegible] ఈత, విసనకర్ర పనికిరాదని [illegible] వారల నీతినియమాల అభివృద్ధికి [illegible] విధి ఏర్పాటు చేయాలని [illegible]

కాంగ్రెసు విధానాలకు వ్యతిరేకులం కాము

తమపై దుష్ప్రచారం సాగుతోందని లచ్చన్న, చెన్నారెడ్డి, చంద్రమౌళి ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 27 : భూసంస్కరణలు, రోడ్డురవాణా జాతీయం మొదలగు అభివృద్ధికరమైన కాంగ్రెసు విధానాలకు మేము వ్యతిరేకులమని, త్వరలో నేకాంగ్రెసునుంచి వెళ్ళిపోతామని, కాంగ్రెసులో ఒకవర్గం వారు మాపై దుష్ప్రచారం ప్రారంభించారు. భూసంస్కరణలకు, రోడ్డు రవాణా జాతీయం చేయడానికి మేము వ్యతిరేకులంకాము" అని ముగ్గురు మాజీ మంత్రులు, శ్రీ లచ్చన్న, శ్రీ చెన్నారెడ్డి, శ్రీ చంద్రమౌళి ఇవాళ సంయుక్తంగా ఒకప్రకటన చేశారు.

"ఇలా మాపై దుష్ప్రచారం సాగించడం, మమ్మల్ని వెళ్ళగొట్టి కాంగ్రెసును ఒకవర్గానికి చేతుల్లో పెట్టుకోవాలని చేస్తున్న మరోఎత్తుగా కన్పిస్తోంది. ఇదంతా చేయాలని చేస్తున్నారు. ఇలా మాపై దుష్ప్రచారం సాగించే వారికి ఆశాభంగం తప్పదనే మనవిమ్మకం."

"వ్యవసాయ కూలీలకు కనిసవేతనం నిర్ణయించాలని, గరిష్ఠపరిమితిపెట్టి భూసంస్కరణలను అమలుజరపాలని మేము చిరకాలంగా కోరుతూనేవున్నాము. పైగా కొందరు కాంగ్రెసువాదులే, ప్రజలమెరమెచ్చులకోసమని, అసలు మనస్సులేకపోయినా, భూసంస్కరణలను గురించి మాట్లాడుతున్నారు. వ్యవసాయకమతాల విస్తీర్ణం వివరాలు తెలుసుకొనేందుకని ఈమధ్య జారీచేసిన ఆర్డినెన్సునబట్టే ఇది తెలుస్తుంది. ఈ నెపంతో భూసంస్కరణలను ఇంకా ఆలస్యంచేయడంలో అర్థంలేదు."

"మాలో కొందరం రవాణాను జాతీయం చేయాలని, శాసనసభలోనే అడిగాము. ఒక్క బస్సు మూరాలనేగాదు దళారీలబాధ అతిగా ఉంటే వాటన్నింటిని జాతీయరిచేయాలనే సిద్ధాంతాన్ని, మేమునంతోషంగా అంగీకరిస్తాం" అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ముగ్గురు నాయకులు తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇలా చెప్పారు. మంత్రివర్గంలోనూ, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంలోనూ మాకు మా సమానరులకు స్థానంలేకుండా చేశారు. పైగా ఇప్పుడు మాపై దుష్ప్రచారం ప్రారంభించారు. మా వరానికి చెందిన నాయకులను, అభివృద్ధి విరోధకులుగానో, లేక అధికారం ఉన్నవారతిగా అభివృద్ధి కాముకులు కారనో చిత్రించడమే దీని ఉద్దేశ్యం"

ఈ రకమైన ముఠాతత్వాన్ని సకాలంలో రూపుమాపకపోతే ఆంధ్రలో కాంగ్రెసుకు దుర్గతి తప్పదు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘము, సంజీవరెడ్డి ప్రభుత్వము, ఒక ముఠా కాంగ్రెసు, ఒక ముఠా ప్రభుత్వం తప్ప మరేమీ కాదని డా॥ చెన్నారెడ్డి అన్నారు.

"భూసంస్కరణలను, రోడ్డురవాణా జాతీయాన్నిగురించి, అయినప్పుడు కానప్పుడు, ఎప్పుడు బడితే అప్పుడు ప్రభుత్వం మాటాడుతోంది. తీరా అందుకు తగినచర్య తీసుకోవలసి వచ్చేసరికి తినకు పట్టనట్లుగా ఉంటుంది. కమతాలసేకరణకు ఈ మధ్య ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు అసలు ఉద్దేశ్యం గరిష్ఠపరిమితి నిర్ణయాన్ని కప్పదాటు చేయాలనే. భూసంస్కరణలను అమలు చేయాలని నిజంగా ప్రభుత్వానికి ఉన్నట్లయితే, భూమి అమ్మకాలు, బదలాయింపులు జరక్కుండా తక్షణం ఆపుచేయించాలి. ఇప్పుడివి భారీగా జరుగుతున్నాయి"అని డా॥ చెన్నారెడ్డి అన్నారు.

జిల్లాబోర్డులను ఎత్తివేయాలని ప్రభుత్వ నిర్ణయాన్నికూడా ఆయన విమర్శించారు.

శాసనసభ పక్షంతో సహకారం

హైదరాబాదు, అక్టోబరు 27: "ఇటీవలజరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు, శాసనసభా కాంగ్రెసుపక్ష ఉమ్మడి సమావేశంలో భూమిసంస్కరణలూ, బస్సురవాణా పరిశ్రమను జాతీయం చేయడంవంటి ప్రభావ సమస్యలపై ఏకగ్రీవనిర్ణయాలు జరిగినవి. కాంగ్రెసు సంస్థకూ, శాసనసభా కాంగ్రెసుకూ మధ్య సన్నిహిత సహకారానికి ఇంతకంటె ఉత్తమనిదర్శనాలు ఎక్కడా కనిపించవు" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవాళ్ళ అన్నారు.

భూమిసంస్కరణలను అమలులోకి తీసుకురావాలనీ,

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం

300 మందికి బ్రిటన్‌లో శిక్షణ

లండన్, అక్టోబరు 26: పశ్చిమ బంగాల్‌లో దుర్గాపూర్ వద్ద నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారంలో నూపర్వైజర్లుగా పనిచేసేందుకుగాను వచ్చే వాలుగేళ్లలో మూడువందలమంది పట్టభద్రులు బ్రిటన్‌వెళ్ళి శిక్షణపొందుతారని కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం ప్రకటించింది.

వీరి ప్రయాణానికి, బ్రిటన్‌లో ఉండి శిక్షణపొందటానికి అయ్యే ఖర్చులను బ్రిటిషు ప్రభుత్వమే భరిస్తుంది. కొలంబో పథకానికి చెందిన సాంకేతిక సహకారంక్రింద యీ సహాయం జరుగుతుంది.

మొదటిజట్టులో శిక్షణపొందే 19 మంది యీ వేసవిలో యిక్కడికి చేరుకుంటారు.

మెకానికల్, ఎలెక్ట్రికల్, కెమికల్ ఇంజనీరింగ్ శాఖలలో వీరు శిక్షణ పొంది దుర్గాపూర్ ఉక్కుకర్మాగారంలో పనిచేసే సామర్థ్యాన్ని గడిస్తారు.

స్వీడన్ మంత్రివర్గం రాజీనామా

స్టాక్‌హోం, అక్టోబరు 26: క్రిస్టోఫర్ ఎర్లాండర్ ప్రధానిగా ఉన్న స్వీడన్ మంత్రివరం నేడు రాజీనామా ఇచ్చింది. పింఛను పథకాన్ని ప్రభుత్వం అమలుచేయాలన్న మంత్రివర్గంలోని సోషలిస్టుపక్షం వైఖరికి నిరసనగా మిశ్రమ మంత్రివర్గంనుండి తప్పుకోవాలని కేంద్ర పార్టీ నిర్ణయించినందువల్ల ఈ రాజీనామా ఈయవలసి వచ్చింది. సోషల్ డెమోక్రాట్ పక్షనాయకుడు శ్రీ ఎర్లాండర్ ప్రధానిగా ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిని తొలగించేందుకు రాజు గస్తఫ్ అడాల్ఫ్ కృషి చేస్తున్నారు.

సైగాన్‌లో వంతెనకూలి 45 మంది మరణం

సైగాన్, అక్టోబరు 27: దక్షిణ వియత్నాం రిపబ్లిక్ దినోత్సవం జరుపుకొంటున్న సమయంలో ఈ రోజు రాత్రి ఇక్కడి బొటానికల్ గార్డెన్‌లోని ఒక కర్రవంతెన కూలి 45 మంది మరణించారు. 75 మంది గాయపడ్డారు. ఒక చిన్న కాలువపై ఉన్న ఈ వంతెన కూలిపోవడంతో, అనేకమంది కాలువలో పడిపోయారు. చనిపోయినవారిలో 18 మంది స్త్రీలు ఉన్నారు.

కేరళలో సైకిళ్ల ఉత్పత్తికి నాలుగు సంస్థలు

తిరువేంద్రం, అక్టోబరు 26: భారత ప్రభుత్వం, సైకిళ్ళను తయారు చేసే కాలువు సంస్థలను, కేరళ రాష్ట్రానికి కేటాయించింది. లఘు పరిశ్రమల పథకం క్రింద ఏర్పాటయ్యే యీ సంస్థలు, ఒక్కొక్కటి అయిదువేల సైకిళ్ళ చొప్పున తయారుచేస్తాయి.

వీటిలో మూడు కర్మాగారాలను వ్యాపార రంగంలో నిర్మిస్తారు.

భీమవరానికి మంచినీటి సప్లయి

ప్రయోగాత్మక పథకం

భీమవరం, అక్టోబరు 22: ఈ పట్టణంలోని ఎడ్వర్డు చెరువుకట్టపై ఓవర్ హెడ్‌టాంక్‌ను నిర్మించి ఆప్రాంతానికి గొట్టాలద్వారా మంచినీళ్ళు సప్లయి చేసే పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలుజరిపి చూడాలని నిన్న జరిగిన అవసర సమావేశంలో పురపాలక సంఘం నిర్ణయించింది. సమావేశానికి శ్రీ కె. నాగభూషణం అధ్యక్షత వహించారు. కలెక్టరు ప్రతిపాదన ప్రకారం నరుపూడిలోని స్థలాలను నానీ కాలనీకి ఉద్యోగులకు ఇవ్వాలని నిర్ణయించారు.

రాయచోటిలో పశువైద్య సౌకర్యం

కడప, అక్టోబరు 20: రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పశువైద్య విభాగాన్ని మంజూరుచేశారనీ, వెంటనే ఏర్పాట్లను ప్రారంభించవలసినదిగా ఉత్తరువులు ఇచ్చామనీ ఒక రాయబార వర్గానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు. రాయచోటి తాలూకా కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులు శ్రీయుతులు డి. వెంకటరెడ్డి, టి. చంద్రశేఖరరెడ్డిగారలూ, డాక్టరు ఆర్. లిప్పారెడ్డి, శ్రీయుతులు వై. వీరయ్య, ఎస్. బి. రాంసాబ్ మొదలైనవారు రాయబారవర్గంలో ఉన్నారు.

ముఖ్యమంత్రికి తాలూకా కాంగ్రెసు తరఫున అధ్యక్షు కార్యదర్శులు విజ్ఞప్తిని సమర్పించారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పశుచికిత్సాభాగాన్ని ఏర్పాటుచేసేపని ఆరునెలల్లో పూర్తికావచ్చునని ముఖ్యమంత్రి తమ సమాధానంలో వివరించారు.

దౌర్జన్యాలు జరిపిన నాగుల విడుదల

కిల్లాంగ్, అక్టోబరు 26: లోగడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దౌర్జన్య చర్యలు జరిపిన నాగులను తుదిముంచి విడిచిపెట్టటానికి అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది.

గత సెప్టెంబర్ 25, 26 తేదీలలో ప్రధాని శ్రీ నెహ్రూను దర్శించిన నాగజాతి ప్రతినిధివర్గం అభ్యర్థనను పురస్కరించుకొని ప్రభుత్వం యీవిధంగా నిర్ణయించింది.

ఈ సమాచారాన్ని జిల్లా అధికారులకు తెలియజేయటం జరిగింది.

ఈనిర్ణయానికి అనుగుణంగా 131 మంది ఖైదీలు కోహిమా జైలునుంచి, 80 మంది మోకాక్‌చుంగ్ జైలునుంచి అప్పుడే విడుదల అయినవారని యిక్కడికి వార్తలు వచ్చాయి.

ఈ నిర్ణయం వర్తించే ఖైదీలనందరినీ విడుదలచేయటం, నవంబర్ మొదటితేదీ కల్లా పూర్తిఅవుతుందని భావిస్తున్నారు.

ప్రత్యేక తపాలా బిళ్ళలు

బొంబాయి, అక్టోబరు 26: బొంబాయి, కలకత్తా, మద్రాసు, విశ్వవిద్యాలయాల శతవార్షికోత్సవాలతోబాటు, తాతా ఉక్కుకర్మాగార స్థాపన జరిగి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో ప్రత్యేక తపాలాబిళ్ళలను జారీచేయటానికి భారత ప్రభుత్వం నిర్ణయించిందని తంతి తపాలా శాఖ సహాయ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ తెలియజేశారు.



ఆంధ్రా బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ ఇ. రామచంద్రమూర్తిని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధిపతిగా నియమించినప్పుడు, వారికి ఆంధ్రా బ్యాంకుసిబ్బంది కిడ్కోలు.

పలనీత్కర్ వైద్య పాఠశాల సమస్య

పరిష్కారమైనందుకు రాజలింగం హర్షం

హైదరాబాదు, అక్టోబరు 26: రాధాబాయ్ పలనీత్కర్ వైద్యపాఠశాల విద్యార్థుల సమస్యను సుతారంగా పరిష్కరించినందుకు శాసనసభ్యుడు శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం సంతోషంప్రకటించారు. ముఖ్యమంత్రినీ, వైద్యశాఖనుప్రకటనలో శ్రీ రాజలింగం ఇట్లా అభినందించారు: "ప్రభుత్వ ఆయుర్వేద మండలి నిర్వహించే పరీక్షలకు రాధాబాయ్ పలనీత్కర్ వైద్యపాఠశాల మొదటి మూడుజట్టుల విద్యార్థులనూ హాజరుకానిస్తామని వైద్యశాఖ డైరెక్టరు ప్రకటించడం సంతోషం. ఆ పాఠశాల విద్యార్థులకోసం కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలలో అల్లోపతివైద్యాంశాలు చాలా ఉన్నా, ఈపద్ధతి ఆవిద్యార్థులకు ఎంతవరకూ సంతృప్తి కలిగించగలదనేది ఇంకా అనుమానాస్పదమే. ఏమైనా ఈ వ్యవహారాన్ని మొదటి నుంచీ జాగ్రత్తగా పరిశీలిస్తూ వచ్చాను కనుక ప్రభుత్వం సంతృప్తికరంగా నే ఈ సమస్యను పరిష్కరించిందని అంటున్నాను. ఈ నిర్ణయాన్ని ఆమోదించి వీలైనంత ఎక్కువ ప్రయోజనం పొందవలసినదిగా విద్యార్థులకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఇప్పుడు ఆవిద్యార్థులకు సమన్యాయ వైద్యసానుబోధిస్తున్నారు. కనుక పరీక్షలలోకృతార్థులయ్యేవిద్యార్థులకు డి. ఎ. ఎమ్. అనే డిప్లమాకంటే డి. ఐ. ఎమ్. (డిప్లమా ఇన్ ఇంటెగ్రేటెడ్ మెడిసిన్) ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ చిన్న మార్పుచేసి, అవసరమైన పాఠ్యాలన్నింటినీ ఏర్పాటుచేస్తే ఇప్పటి పరిస్థితులలో చేయగలిగిన వాటిలో ఉత్తమమైన ఏర్పాట్లు ఆ పాఠశాల విద్యార్థులకు కలిగినట్లు భావించవచ్చు. యేమైనా ఈ సమస్యను ఇట్లా పరిష్కరించినందుకు ముఖ్యమంత్రినీ, వైద్యశాఖనూ అభినందిస్తున్నాను."

భూమి సంస్కరణలు

ముఖ్యమంత్రి వివరణ

సంధ్యాల అక్టోబరు 20: ప్రభుత్వం సంకల్పించిన భూమి సంస్కరణలవల్ల నిజంగా గ్రామాలలో సేద్యం చేసుకొంటున్న సన్నకారు రైతులకు అపకారమేమీ జరగదనీ, గ్రామాలలో వందలాది ఎకరాలుండి పట్టణాలలో ఫలసాయాన్ని వెచ్చించే భూస్వాములకు మాత్రమే కొంచెం చిక్కు రావచ్చుననీ, శుక్రవారం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు. పట్టణ కాంగ్రెసు అధ్యర్యాన జరిగిన ఈ సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికూడా సభకు వచ్చారు. నాయకులకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొదరబాద్ వరసింగరావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు గజ్జం సుబ్రహ్మణ్యం గుప్త, శింగరి శేషన్నగారలు వినతి పత్రాలను సమర్పించారు.

ప్రభుత్వంతో సహకరించవలసినదిగా ప్రజలను స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రశాంత పద్ధతులలో పోలీసు సమాజ వ్యవస్థను రూపొందించడమే కాంగ్రెసు ఆశయమని శ్రీ సత్యనారాయణరాజు వివరించారు. ఇంకా ఇట్లా చెప్పారు: "భూతీయోద్యమంలో భూమి సంస్కరణలు ఒక కార్యక్రమం. ప్రణాళిక నిర్దాయక సంఘం నిర్దేశించే పద్ధతిలోనే భూమి సంస్కరణలు అమలు జరుగుతవి. వాటి కారణంగా జిల్లాకు ఏ ముప్పయి వలభైమంది భూస్వాములో ఇబ్బంది పడవచ్చు."

ముఖ్యమంత్రి గౌరవార్థం శ్రీ ఆత్మకూరి జాగభూషణం విందుచేశారు.

పాఠశాలలో హిందీ బోధనగూర్చి కేంద్రవిద్యామంత్రివరం తియారుచేసిన ప్రణాళిక జనవరిలో జరిగే కేంద్ర విద్యామండలి సమావేశంలో చర్చకు రావచ్చని ఆర్థికమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం చెప్పారు. ఇంతవరకూ ఆ ప్రణాళిక తమకు చేరలేదన్నారు.

మదరాసు, అక్టోబరు 25: బరా[illegible] సుమారు 7020 టన్నుల బియ్యంతో [illegible] జలపాలక నిన్న మదరాసు [illegible] ఉంది. చౌకధర దుకాణాలకు పం[illegible] చేయడానికు ఈ పథకంలోని [illegible] ప్రాంత డిపోలకు పంపుతా[illegible]

మేఘాలు అధికంగా కురిసే కొత్త పద్ధతి

డా॥ సావూర్ ప్రయోగం: తేలిక, చౌక

బొంబాయి, అక్టోబరు 27: డా॥ ఆర్. ఎస్. సావూర్ అనే ప్రఖ్యాత వాతావరణ శాస్త్రజ్ఞులు, కృత్రిమంగా వర్షాన్ని కురిపించే పద్ధతిని, ఆట్టే డబ్బు ఖర్చులేనిదానిని, తేలికగా పని జరిగేదానిని కనిపెట్టారు.

డా॥ సావూర్ కనిపెట్టిన పద్ధతిని అనుసంచి మామూలు మేఘాలచేత, అవి మామూలుగా కురిసే వర్షంకన్నా, ఎక్కువ వర్షాన్ని కురిపించవచ్చు. అందుకు వీరు కనిపెట్టిన పద్ధతి ఇది. ఆవిరితో నిండినగాలిని మేఘాల్లోకి ఎక్కించడం: ఈపద్ధతిని తాను బొంబాయి, విశాఖపట్టణాలలో ప్రయోగం చేసి, చూసి, ఫలితాన్ని, తేల్చగల్గానని, డా॥ సావూర్ అంటున్నారు.

డా॥ సావూర్ కొలబాలోను, ఆలీబాగ్‌లోను, వున్న వాతావరణ పరిశీలన కేంద్రాలలో డైరెక్టరుగా పనిచేశారు. 1952 మొదలు 56 దాకా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూపదార్థ విజ్ఞాన శాస్త్ర శాఖాధికారిగా వున్నారు. ఇప్పుడు ఈ కృత్రిమ వర్షపాతి వ్యవహారాన్ని గూర్చి 8 సంవత్సరాల పాటు తాను పరిశోధనలు జరిపి, ఫలితాన్ని సాధించ గల్గానని ఆయన నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

డా॥ సావూర్ అనుసరించిన పద్ధతి ఇది: ఒక కొండలో నీళ్ళుపోసి, వాటిని పళ పళలాడేటు, కొన్నూ, ఆ వచ్చే ఆవిరి, ఏక కాండంగా, వర్షమేఘాల్లోకి ఎక్కేట్లు చెయ్యాలి. తాను వాడిన ఈ కొనుకు డా॥ సావూర్ "ఆవిరి పంపకం" అని పేరు పెట్టారు. ఇది సిగరెట్టు డబ్బాలా గా, గుండ్రంగా పొడుగ్గా వుంటుంది. పైన మూతిఏర్పాటు వుంటుంది. దీన్ని ఇనుముతో చేస్తారు. పైన తుత్తునాగం పూస్తారు. 10 సెంటిమీటర్ల ఎత్తు, 10 సెంటిమీటర్ల వ్యాసరేఖ-దీని కొలతలు. చేయిస్తే 2 రూపాయలు అవుతుంది. పైన, ఆవిరి పోయేందుకు చిన్న గొట్టం ఏర్పాటు చేస్తారు. అడుగునకూడా అట్లాగే ఒక చిన్నగొట్టం వుంటుంది. ఈ గొట్టం గుండా ఇందులోకి నీరు ఎక్కే ఏర్పాట్లుచెయ్యాలి. "ఆవిరి పంపకం" లోని నీటిమట్టం ఎప్పుడూ ఒకే విధంగా వుండేట్లు చూచుకోవాలి. అప్పుడు ఆ నీటిని కాయడం మొదలు పెట్టాలి. ఈ "పంపకాన్ని" తుత్తునాగం పూసిన ఇనుముతో చేస్తారు గనుక, ఇది విద్యుద్వాహకంగా వుంటుంది. అంటే విద్యుచ్ఛక్తితో ఈ నీటిని కాయవచ్చు. ఆ నీరు అట్లా పళపళా కాగి, ఆవిరిని వదలడ మొదలు పెడుతుంది. ఎంతో వేగంతో, పైన వున్న గొట్టంద్వారా పైకి వస్తుంది. వచ్చి, చుట్టూ వున్న గాలి, దాని పరిణామం కన్నా 800 రెట్లు అధికంగా కలిసిపోతుంది. ఇట్లా గాలిలోకల్సి, ఈఆవిరి స్తంభి రూపాన్ని దాల్చి, గాలిలో ఎంతవరకు ఇమడాలో అంతవరకు ఇమిడి, అందులో కలిసిపోయి, దాని పేడిని హెచ్చించి, పైకి పంపిస్తూ వుంటుంది. ఇట్లా ఈపద్ధతిని, సెకండుకు, 22 లీటర్ల గాలి, (లీటరీ అనగా 1000 ఘనపు సెంటిమీటర్లు) పైకిపోతూ వుంటుంది. ఈ గాలి ఇట్లా పేడి ఎక్కి పైకి పోతూ వుంటే, చుట్టుప్రక్కల గాలి కూడా పేడి ఎక్కి, కొంతకొంత పైకిపోతుంది. ఇట్లా మొత్తం సెకండుకు 900 లీటర్ల గాలి, పైకిపోతుంది. ఇక్కడ ఈ ఆగాలి ఆవిరి గాలి. ఇది అంతా స్తంభాకారంగా పైకిపోతుంది.

ఒక 24 గంటలలో, తాను ఈ "ఆవిరి పంపకం" సహాయంతో 28 లక్షల ఘనపుటడుగుల ఆవిరిగాలి పైకి పంపించగలగని డా॥ సావూర్ అన్నారు. ఈ గాలి ఇట్లా పైకిపోయి, మేఘాలలోచేరి [illegible] ఘన ధాతువులుగూడా [illegible] పోడియం క్లోరైడు, [illegible] వాటి రేణువులు పని [illegible] కేంద్రంలాగా పని [illegible] వాన్ని, అందులో వార్షిక బిందువులను అధికంచేసి, దాని చేత మామూలుగా కురిసే వర్షంకన్నా అధిక వర్షాన్ని కురిపిస్తుంది అన్నారు.

ఈ సాధనతో పుట్టించిన ఆవిరిగాలి స్తంభం 8 వేల అడుగుల ఎత్తుదాకా పోతుందని, ఆయెత్తు చేరడానికి దానికి 2 గంటలు పడుతుందని డా॥ సావూర్ అన్నారు.

తాను ఏమాత్రాన్ని అనుసరించి, ఈ ప్రక్రియను సాధించిందీగూడా డా॥ సావూర్ ఈ సందర్భంలో వివరించారు. "ఘన ధాతువులతో గూడిన ఆవిరిగాలి తియారుచేసినప్పుడు, అది చుట్టుప్రక్కలవున్న గాలికంటే పేడిగా వున్న కారణంచేత, పైకిపోతుంది. పైకిపోతున్న కొద్దీ అది చల్లబడుతుంది. కాని, అక్కడనుగూడా చుట్టుపట్లవున్న గాలికంటే, ఈ ఆవిరిగాలి, పేడిగా వుంటుంది. ఈ పైకి పోవడంలో, అందులో కొంతనీరుగూడా ఉద్భవిస్తుంది. అయితే, దానితో పాటు లీనాగ్నిగూడా, ఉద్భవిస్తుంది. ఇది, అదివరకే, ఆ ఆవిరిగాలికి వున్న పేడితో కలిసి, పేడి ఎక్కి, ఇంకా పైకిపోతుంది. ఇట్లా ఆ ఆవిరిగాలి ఎంతో ఎత్తుకు పోయే అవకాశం వుంది. ఈ పైకి పోతున్నకొద్దీ, జలబిందుకొలను వదులుతూ, చివరికి, బట్టిపాడిగాలిగా తేలిపోతుంది."-ఈ సూత్రాన్ని అనుసరించే తాను ఈ ప్రయోగాన్ని చేసినట్లు ఆయన చెప్పారు.

గాలిలోకొంత లేమ, అదీవున్నప్పుడే ఈ ప్రయోగం జయప్రదం అవుతుందని, అందువల్ల, ఏసరస్సుల దగ్గరో, నదుల దగ్గరో, సముద్రం దగ్గరో, ఈ ప్రయోగాలు చేయడం యోగ్యం అనికూడా డా॥ సావూర్ అన్నారు.

తాను వాల్తేరులో వుండగా 1954-55 లో, ఇటువంటి ప్రయోగాన్ని 14 మాసాలపాటుచేసి చూశానని, క్రిందటి వర్షాకాలంలో బొంబాయిలో కాంతాక్రజ్‌లో తన ఇంటి డాబామీద ఈ ప్రయోగాన్ని ఇంకొకసారి చేసి చూశానని, వీటి వల్ల మంచి ఫలితాలు కన్పించాయని గూడా ఆయన చెప్పారు. వాల్తేరులో వున్నప్పుడు చేసిన ప్రయోగాల వల్ల, విశాఖపట్టంలో, ఆదివరకు 58 సంవత్సరాలుగా ఎప్పుడూ కురియనంతటి వర్షం, కురిసిందని, బొంబాయిలో గూడా అట్లాగే జరిగిందని చెప్పారు. బొంబాయి ప్రయోగాన్ని రూపిస్తూ, కాంతాక్రజ్, కొలాబాలలో వర్షపాతపు లెక్కలను ఆయన ఉపపత్తులుగా మాపించారు.

"నేను కాంతాక్రజ్‌లో ఈప్రయోగాన్ని చేస్తున్నప్పుడు, కాంతాక్రజ్ ప్రాంతంలో, కొలాబా ప్రాంతంలో కన్నా ఎక్కువ వర్షం కురిసింది. కాంతాక్రజ్‌లో జూన్‌లో 432 మిల్లీ మీటర్లవర్షం పడితే, కొలాబాలో 283 మిల్లీమీటర్ల వర్షమే పడింది. జులైలో కాంతాక్రజ్‌లో 994 మిల్లీ మీటర్లు, కొలబాలో 777 మిల్లీ మీటర్లు పడింది. ఆగస్టులో గూడా ఈ తేడా కన్పించింది. ఆ ఆగస్టులో కాంతాక్రజ్‌లో 808 మిల్లీ మీటర్లవర్షం పడింది. కొలాబాలో 579 మిల్లీ మీటర్ల వర్షం మాత్రం పడింది. సెప్టెంబరులో కాంతాక్రజ్‌లో 81 మిల్లీమీటర్లు కొలాబాలో 66 మిల్లీమీటర్లు వర్షం, పడింది. మామూలుగా, కాంతాక్రజ్ ప్రాంతంలో వర్షపాతానికి, కొలాబాలో వర్షపాతానికి అట్టే తేడా ఏమీ వుండదు. అందువల్ల, ఇది ఏదో అదృష్టం కలిసివచ్చి ఇట్లా కురిసిందన డానికి వీల్లేదు. కృత్రిమ వర్షపాత సృష్టి ప్రయోగాలకు, ఈపడినవర్షానికి దిగ్గర సంబంధంవుంది.

వచ్చే వర్షాకాలంలో గూడా తాను ఈ ప్రయోగాలు చేసి చూస్తానని డా॥ సావూర్ వెల్లడి చేశారు.

కైరో, అక్టోబర్ 27: సోవియట్ యూనియన్‌తో ఆర్థిక ఒప్పందంపై డెమాస్కస్‌లో రేపు సిరియా ప్రభుత్వం సంతకాలు చేస్తుందని కైరో రేడియో ప్రకటించింది.

ఎం. ఎల్. ఎ. చిత్రం

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రశంస

హైదరాబాదు, అక్టోబరు 27: "ప్రజలకు సంబంధించిన చేటి సమస్యలను తీసుకొని, ప్రజారంజకముగా ఎం. ఎల్. ఎ. చిత్రమును తీయడం అభినందించవలసిన విషయము. ఎం. ఎల్. ఎ. లకు, ప్రజలకు కూడా, ప్రబోధాత్మకము, ఆకర్షణంతెముగా, ప్రశంసనీయంగా, యీ చిత్రమును తియారుచేసిన నిర్మాతలను, యీ చిత్రము ఇంతవరకు విజయవంతమగుటకు తోడ్పడిన అందరినీ ప్రశంసిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇవాళ ఉదయం సాగర్ టాకీస్‌లో మంత్రులకు, శాసనసభ సభ్యులకు, ప్రత్యేకముగా ఎం. ఎల్. ఎ. చిత్రప్రదర్శనకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

ఈ ప్రదర్శనాన్ని, మదరాసు అసుపమ పిలింస్ వారు, సికిందరాబాద్ విజయ డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాటుచేశారు.

నిర్మాతల పక్షాన, తదితరుల పక్షాన చిత్రనిర్మాత సారథి, శ్రీ తిలక్ స్వాగతం చెప్పారు. సభావేదికపై ఉన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ఆర్. బి. రామకృష్ణరాజుగారలకు, పుష్పగుచ్ఛాలు వేశారు.

డా॥ మధుసూదనరావుమాట్లాడుతూ, వ్యాపారరీత్యా చూస్తే ఇటువంటి చిత్రనిర్మాణానికి, నిర్మాతలు పూనుకోవడం సాహసమేనని, ప్రజలకు సంబంధించిన సమస్యలను నిర్మాతలు చక్కగా ప్రదర్శించారని ఇట్టి రాజకీయ, వైజ్ఞానిక, ప్రబోధాత్మకమైన చిత్రాలు అధికంగా తియారు కావడానికి, ప్రభుత్వము అన్నివిధాల సహాయము చేయాలని కోరారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి ఇలా చెప్పారు: "శిల్పము దృష్ట్యా, ఈ చిత్రము యొక్క బాగోగులు చెప్పే అధికారము నాకు లేకపోయినా, ప్రజలకు సంబంధించిన నేటి సమస్యలను తీసుకొని నిర్మాతలు, రమ్యముగా చిత్రాన్ని తియారుచేయడం అభినందించ వలసిన విషయము. మామూలుగా ఉంటే ఏ ప్రేమగాథో, కాకుండా ప్రజలకు సంబంధించిన సమస్యలను, చక్కగా చిత్రించారు. మామూలుగా శాసనసభ సభ్యులు ఎన్ని ఇబ్బందులకు గురి యవుతుంటారో మనకందరికీ అనుభవైకవేద్యమే. ఏ పార్టీకి చెందినా, ఏకులానికి చెందినా, నిజాయితీగా, వర్తించడము అందరికీ అవసరమని ఈ చిత్రము వల్ల బోధపడుతుంది. ఇది శాసనసభ్యులకు, ప్రజలకూ, నిద్ర పోతున్నవారిని మేల్కొపినట్లుగా ఉంది. స్వార్థము లేకుండా, ప్రజాసంస్థ తాలూకు విషయాలలో శాసనసభా సభ్యులు తమ బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో చక్కగా చూపించారు నిర్మాతలు. గాంధీజయంతి సందర్భంలో పాడిన పాట ప్రబోధాత్మకముగా ఉంది. మనము ఏపక్షానికి చెందినా, ఏవర్గానికి చెందినా, నిజాయితీగా, ప్రజా వ్యవహారములలో, మెలగడము మన అందరి ధర్మమూను. మనకు ఈ సంగతి కొత్తది కాకపోవచ్చు. అయితే ఈ చిత్రము ఆ విషయాన్ని జ్ఞప్తికి తెస్తోంది!

ఈ చిత్రనిర్మాతలకు, మిగతా వారికి ఇక్కడికి వచ్చినవారందరి తరపున నా కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు చెబుతున్నాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు మాట్లాడుతూ, ఇటువంటి చిత్రాలు, పాధారణముగా ఆర్థికంగా లాభపాటికావనీ, ఈ చిత్రము ప్రజాదరణ పొందడం వల్ల మకరమని, ఇంతవరకు ఎన్నికలలో 'శృంగారం' ఉండటం లేదనీ, ఇకముందు ఎన్నికలలో అదికూడా ఉంటే మంచిదని తమకు ఈ చిత్రం చూచిన తర్వాత తట్టిందనీ అన్నారు.

తరువాత చిత్రము శ్రీఉన్న వలక్ష్మీనారాయణగారి మూలపల్లి నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. అందుకు అందరి ప్రోత్సాహము అవసరము అని డా॥ మధుసూదనరావు చెప్పారు.

దర్శకుడు శ్రీ తిలక్ అభినందనాలు తెలిపారు.

సభలు - సమావేశాలు

మహబూబునగరం జిల్లా పంచాయతీ అధ్యక్షుల మహాసభ వచ్చే నెల 10 వ తేదీన ఆత్మకూరు (గ్రామంలో రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కేజబాద గోపాలరెడ్డి అధ్యక్షతను జరుగుతుందని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ డి. మురళీధరరెడ్డి ప్రకటించారు.

వెంకటాపురం హత్యానేరం

ముద్దాయిల విడుదల

చిత్తూరు, అక్టోబరు 27: పలమనేరు తాలూకా వెంకటాపురం గ్రామంలో రామన్నను చంపారని పోలీసులు ఆరోపించిన నేరంలో ముద్దాయిలపై నేరం రుజువుకాలేదని చిత్తూరు అదనపు సెషన్సుజడ్జి శ్రీ ఎమ్. రామమూర్తి ఈ నెల 24 న తీర్పుచెప్పారు.

చెవిటి కెంపన్న, చిన్నన్న, ఇంకా ఆరుగురు ముద్దాయిలపై నేరం రుజువుకాలేదు కనుక వదలిపెట్ట వలసినదిగా న్యాయమూర్తి ఆదేశించారు.

చేరి రామన్న పలమనేరు తాలూకా వెంకటాపురం గ్రామస్థుడు. ఆ గ్రామంలో ఒక స్త్రీతో రామన్న కు అక్రమ సంబంధం ఉన్నందున, ఆమె బంధువులయిన కెంపన్న, చిన్నన్న, ఇంకా కొంతమందితో కలిసి మే 30 వ తేదీన రామన్నను పొలానికి తీసుకువెళ్ళికొట్టారని నేరారోపకుల వాదన. ఆ దెబ్బల వల్ల జూన్ 6 వ తేదీన రామన్న మరణించాడట. నేరారోపకుల తరపున పదిమంది సాక్ష్యులను విచారించారు. ముద్దాయిల తరపున సాక్ష్యులు లేరు. నేరారోపకుల సాక్ష్యులు చెప్పినదాని వల్ల నేరం రుజువుకాలేదని న్యాయమూర్తి నిర్ణయించారు. ముద్దాయిల తరపున శ్రీ పి. శ్రీనివాసఅయ్యంగారు, నేరారోపకుల తరపున శ్రీ రాఘవన్ వాదించారు.

మద్రాసు మంత్రివర్గ కులతత్వం

అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన

మద్రాసు అక్టోబరు 28: "ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ నాడార్ నాయకత్వాన అధికార పదవిలో ఉన్న కాంగ్రెస్ మంత్రివర్గం కులతత్వ దృష్టితో పరిపాలన సాగిస్తున్నది. ప్రభుత్వం పాలనా విషయంలో యీ రీతిగా జాతివిభేదాలను రెచ్చగొట్టి తమ పక్షంప్రాబల్యాన్ని పెంపొందింపదలచి తూత్తుకుడి రామనాథపురం జిల్లాలో విశేష ఆస్తి ప్రాణనష్టాలకు కారణమైన ఘోర కలహాలను పురికొల్పినది. ప్రజాస్వామ్య సిద్ధాంతానికి యీ పద్ధతి యేమాత్రం అనుగుణమైనది కాదు. ఈ వ్యవహారంలోనే కాకుండా ఉద్యోగ నియామకాలు కూడా ముఖ్యంగా యీ కులతత్వపు పద్ధతిపైనే జరుగుతున్నవి" అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యం. కళ్యాణసుందరం యీవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ కామరాజ్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆరోపణ చేశారు.

పై తీర్మానాన్ని శ్రీ కళివర్త తేవర్ (ముదుకలుత్తూరు) బలపరుస్తూ ముదుకలుత్తూరు ప్రాంతాన ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు శ్రీ ముత్తులింగ తేవర్ ఆధిపత్యకు పలుకుబడికి ఎదురుగా ఎన్నికలలో కాంగ్రెస్ గెలువలేని పరిస్థితి ఉండడం చూచి ఓర్వలేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికార ప్రాబల్యంరాజకీయలాభం సాధించుకుదలచి యీ విధములైన దుష్పంఘటనలు పురికొల్పినదని అనేక ఆధారాలు చూపెట్టారు.

తిరుపతి దేవస్థానం ఆదాయం

తిరుపతి, అక్టోబరు 26: ఈ సంవత్సరం జరిగిన బ్రహ్మోత్సవాలలో శ్రీ వెంకటేశ్వరస్వామికి రు. 2,[illegible] ఆదాయం వచ్చింది. గత సంవత్సరం ఈ ఉత్సవాలలో రు. 1,[illegible] మాత్రమే వచ్చింది.

ఈ సంవత్సరం ఎక్కడో ఒక [illegible] 162 వంద రూపాయిల నోట్లు [illegible] కటి హుండీలో వేశారు. [illegible] వచ్చిన డబ్బుకాకా, వెండి, బంగారం కూడా ఎంతో ఎక్కువగా [illegible]

ఆంధ్ర రాష్ట్రములోని ఒక కర్మాగారము

పాశ్చాత్యుల ఆధ్వర్యం క్రింది చిరకాలంగా నడుపబడుతూ పడియున్న ఒక ప్రముఖ వ్యాపారసంస్థ, తమ ఆవరణములో నడిపే యేపారిశ్రామిక సంస్థకైనను ధన సహాయముచేసి [illegible] యోచించెదరు.

పై కంపెనీ ఆవరణము, ఒక ప్రధాన రైల్వే కూడలికి [illegible] రైలు, రోడ్డు మార్గముగా విశాఖపట్నం రేవుకు సులభంగా [illegible] గాను యున్నవి.

క్రాస్‌లీ ఇంజనుతో నడుస్తున్న పై ఫ్యాక్టరీకి [illegible] 4000/6000 చ. అ. విస్తీర్ణంలభిగియుంటూన్నది. ఇంజనుకు